

విలేఖరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ లో వెలువడుతున్న ప్రముఖ తెలుగు దిన పత్రిక హంస వాయిస్ దిన పత్రిక, S2 న్యూస్ ఛానల్ లో పని చేయడానికి ఏపీ, తెలంగాణ లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరో ఇన్చార్జి లు, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలవారు ఈ క్రింది అడ్రస్ లో సంప్రదించవచ్చు.

Office Adress:
Hamsa Voice Telugu Daily
Plot No: 601, Moghul's Court,
Alimineti Madhava Reddy Flyover,
Fateh Maidan, Abids,
Hyderabad, Telangana
Pin : 500001
Cell No: 9949246060, 6303577627



# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం


## ప్రజల గొంతు అసెంబ్లీలో వినిపిద్దాం

- మాట్లాడే భాష హుందాగా ఉండాలి
- ఎమ్మెల్యేలకు పవన్ దిశానిర్దేశం: పవన్
- సభ్యులు చురుగ్గా పాలుపంచుకోవాలి
- ప్రజల సమస్యలు చట్టసభల్లో చర్చిద్దాం 3లో..


మంగళవారం | 25-02-2025 | కర్నూలు | epaper.hamsavoice.in | సంపుటి: 2 | సంచిక: 219 | పేజీలు 8+8 | వెల : 6.50

KURNOOL I ANANTHAPURAM I HYDERABAD I VIJAYAWADA I AMARAVATHI I TIRUPATI I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHABUBNAGAR I WARANGAL I KHAMMAM


## వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు

- ప్రజలు ఇవ్వని అధికారాన్ని జగన్ కోరలేరు
- వైసీపీ సభ్యులు అనుసరించిన తీరు సరికాదు
- వైసీపీ సభ్యులు సభకు వస్తే టైమ్ ఇస్తాం
- వారి స్థాయికి తగ్గట్లు మేము వ్యవహరిస్తాం
- గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)
గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో గత ప్రభుత్వ నాయకులు చేసింది ఏ మాత్రం సబబుగా లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోయినా, అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా సభకు వచ్చినందుకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ ప్రసంగాన్ని వైసీపీ పెద్దలు, ఎమ్మెల్యేలు, గవర్నర్ ప్రసంగాన్ని చించేయడం, ప్రతిపక్ష హోదా కోసం బల ప్రదర్శన చేయడాన్ని తప్ప పట్టారు. 2లో..




## ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం



- మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్
- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- గత ఐదేళ్లలో రాష్ట్రం ఇబ్బందులకు గురైంది
- రాష్ట్రం ఎంతో నష్టపోయింది
- సూపర్ సిక్స్ తో ప్రజలకు మేలు చేస్తున్నాం
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం
- అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం





అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)
ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. "ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. 2లో..

## గవర్నర్ ప్రసంగాన్ని వైసీపీ అడ్డగింత

- సభలో వైసీపీ ఆందోళన
- ఎమ్మెల్యేలతో కలిసి సభకు జగన్
- సమావేశాల బహిష్కరణ
- నాలుగో నంబర్ గేటు నుంచి సభలోకి
- నినాదాలతో హోరెత్తించిన వైసీపీ
- నిరసనల మధ్య గవర్నర్ ప్రసంగం



అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. సమావేశాలకు వైసీపీ అధ్యక్షుడు 2లో..

## అసెంబ్లీకొచ్చి అటెండెన్స్ వేయించుకుని వెళ్లినట్లుంది

- సభ్యత్వాలు పోతాయనే..
- ఇలా వచ్చి అలా వెళ్లారు
- జగన్‌పై అచ్చెన్నాయుడు విమర్శలు
- హాజరు కోసమే సభకు వచ్చారని తేటతెల్లమైంది
- అవినీతి, అబద్ధాల పునాదులపై ఆ పార్టీ పుట్టింది 2లో..



## ప్రజలివ్వని హోదాను కోరుకోవడం దారుణం

- జగన్‌కు కావాల్సింది
- ప్రతిపక్ష హోదానే..
- ప్రజా సమస్యలు కాదు..
- సభ్యత్వం రద్దవుతుందనే భయం
- అందుకే అసెంబ్లీకి వచ్చాడు
- మంత్రి అనగాని సత్యప్రసాద్ 2లో..

అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)
జగన్ రెడ్డికి కావాల్సింది ప్రతిపక్ష హోదానే ప్రజా సమస్యలు కాదు అని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శాసన సభా సభ్యత్వం రద్దవుతుందనే భయంతోనే ఈరోజు జగన్ రెడ్డి సభకు వచ్చారు.. ప్రతిపక్ష నేత హోదా లేకున్నా ఏపీ అసెంబ్లీలో వెంకయ్య నాయుడు, జైపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలెందరో ప్రజా సమస్యల్నీ సమర్థవంతంగా లేవనెత్తారు అని పేర్కొన్నారు. ఇక, లోక్ సభలో వాజ్ పేయికి ప్రతిపక్ష నేత హోదా లేకున్నా దేశ సమస్యలను అర్థవంతంగా సభ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. 2004లో లోక్ సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కనప్పటికీ రాహుల్ గాంధీ సభకు హాజరై ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటారని అనగాని మండిపడ్డారు.

## మాకు ప్రతిపక్ష హోదా కావాలి

- ఒకటి, రెండు నిమిషాల
- సమయం మాకు సరిపోదు 3లో..
- మొదటి నుంచి మే డిమాండ్ చేస్తున్నాం
- అసెంబ్లీలో వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలి
- సమస్యలపై మాట్లాడాలని టైమ్ అడుగుతున్నం
- వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





2లో..

## విశాఖలో లోకల్ బాయ్ నాని అరెస్ట్

- బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్
- సజ్జనార్ ఆగ్రహానికి గురైన యూట్యూబర్
- ఓ సైబర్ క్రైమ్ బాధితుడు ఫిర్యాదు
- నానిని అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్
- కంచరవీధికి చెందిన లోకల్ బాయ్ నాని

చట్ట సభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు
## రిజర్వేషన్లు కల్పించాలి

- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి 6లో..
- జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంబకు వినతిపత్రం అందజేసిన ఇందిరా శోభన్



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):
చట్ట సభల్లో మహిళలకు కేటాయించనున్న 33 శాతం సీట్లలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్ల కల్పించాలని అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబాను కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆల్కలంబాను కలిసి, ఆమెకు ఇందిరా శోభన్ వినతిపత్రాన్ని సమర్పించారు.

# అసెంబ్లీకొచ్చి అటెండెన్స్ వేయించుకుని వెళ్లినట్లుంది

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిన వైకాపా ఎమ్మెల్యేలు, జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. హాజరు కోసమే సభకు వచ్చారని తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నట్లు తెలిపారు. 'వైకాపా నేతల తీరు అటెండెన్స్ వేయించుకుని వెళ్లినట్లుంది. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నాం. హాజరు కోసమే సభకు వచ్చారని తేలిపోయింది. అవినీతి, అబద్ధాల పునాదులపై ఆ పార్టీ పుట్టింది. గతంలో చెప్పిన అవాస్తవాలనే మళ్లీ చెబుతున్నారు. సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడతారని భావించాం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామనడం ఎక్కడా చూడలేదు. అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. 11 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదా అడగడం హాస్యాస్పదం. సీనియర్లు కూడా జగన్‌కు వత్తాసు పలకడం దురదృష్టకరం'' అని అచ్చెన్నాయుడు అన్నారు.

**w మార్చి 21 వరకు బడ్జెట్ సమావేశాలు**

బడ్జెట్ సమావేశాలను మార్చి 21 వరకు నిర్వహించాలని శాసనసభ వ్యవహారాల కమిటీ(బీఏసీ) నిర్ణయించింది. మార్చి 19న బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం తెలపనుంది. బడ్జెట్ ఆమోదం పొందాక సభ వాయిదా పడటం ఆనవాయితీ. కానీ, ఇతర అంశాలేమైనా ఉంటే చర్చించేందుకు వీలుగా మార్చి 20, 21 తేదీలను రిజర్వ్ దినాలుగా ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజలివ్వని హోదాను కోరుకోవడం దారుణం

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

జగన్ రెడ్డికి కావాల్సింది ప్రతిపక్ష హోదానే ప్రజా సమస్యలు కాదు అని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శాసన సభా సభ్యత్వం రద్దవుతుందనే భయంతోనే ఈరోజు జగన్ రెడ్డి సభకు వచ్చారు.. ప్రతిపక్ష నేత హోదా లేకున్నా ఏపీ అసెంబ్లీలో వెంకయ్య నాయుడు, జైపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలెందరో ప్రజా సమస్యల్నీ సమర్ధవంతంగా లేవనెత్తారు అని పేర్కొన్నారు. ఇక, లోక్ సభలో వాజ్ పేయికి ప్రతిపక్ష నేత హోదా లేకున్నా దేశ సమస్యలను అర్థవంతంగా సభ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. 2004లో లోక్ సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కనప్పటికీ రాహుల్ గాంధీ సభకు హాజరై ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటారు అని మంత్రి అనగాని మండిపడ్డారు.

కానీ, జగన్ రెడ్డి మాత్రం ప్రజా సమస్యలను ప్రస్తావించాలంటే ప్రతిపక్ష హోదా కావాలంటూ వితండవాదం చేస్తున్నారు అని మంత్రి సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. ఇక, ప్రజలు ఇవ్వని హోదాను జగన్ కోరుకోవడం ఆయన నియంత ధోరణికి నిదర్శనం అని ఎద్దేశా చేశారు. జగన్ రెడ్డికి ప్రజా సమస్యలపై చిత్త శుద్ది ఉన్నా.. చట్టాలపై గౌరవం ఉన్నా శాసన సభా సమావేశాలకు హాజరయ్యే వారు అని చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల
# షెడ్యూల్ విడుదల

**అమరావతి/హైదరాబాద్, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మార్చి 29లోపు ఏపీలో ఐదుగురు, తెలంగాణకు చెందిన ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు కౌంటింగ్ నిర్వహిస్తారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల**
**మార్చి 3 - నోటిఫికేషన్**
**మార్చి 20- పోలింగ్, కౌంటింగ్**
**ఏపీలో - 5 ఖాళీలు**
**తెలంగాణలో- 5 ఖాళీలు**

**ఏపీ, తెలంగాణలో 29.03.2025న పదవీ విరమణ చేస్తున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయడానికి ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 10 మంది అభ్యర్థులు పదవీకాలం ముగియనుంది.**

**ఆంధ్రప్రదేశ్(29.03.2025 నాటికి ఖాళీ)**
**1.కృష్ణ మూర్తి జంగా (15.05.2024 నాటికి ఖాళీ)**
**2.దువ్వారపు రామారావు**
**3.పర్చూరి అశోక్ బాబు**
**4.బి. తిరుమల నాయుడు**
**5. యనమల రామకృష్ణుడు**

**తెలంగాణ(29.03.2025 నాటికి ఖాళీ)**
**1.మొహమ్మద్ మహమూద్ అలీ**
**2.సత్యవతి రాథోడ్**
**3.సెరి సుభాష్ రెడ్డి**
**4. మల్లేశం యాగీ**
**5.మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండి**

**ముఖ్యమైన తేదీలు**
**1. నోటిఫికేషన్ జారీ - మార్చి 03, 2025 (సోమవారం)**
**2. నామినేషన్లు వేయడానికి చివరి తేదీ - 10 మార్చి, 2025 (సోమవారం)**
**3.నామినేషన్ల పరిశీలన - 11 మార్చి, 2025 (మంగళవారం)**
**4. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ - 13 మార్చి, 2025 (గురువారం)**
**5.పోలింగ్ తేదీ - 20 మార్చి, 2025 (గురువారం)**
**6.పోలింగ్ సమయం - 09:00 am- 04:00 pm**
**7.ఓట్ల లెక్కింపు- 20 మార్చి, 2025 (గురువారం) సాయంత్రం 05:00 గంటలకు**
**8. ఈ తేదీలోపు ఎన్నికల నిర్వహణ - 24 మార్చి, 2025 (సోమవారం)**

# విశాఖలో లోకల్ బాయ్ నాని అరెస్ట్

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

సోషల్ మీడియా వేదికలపై సులువుగా డబ్బు సంపదించవచ్చు అంటూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న విశాఖపట్నం యూ ట్యూబర్ వాసుపల్లి నాని అలియాస్ లోకల్ బాయ్ నానిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నంలోని కంచరవీధికి చెందిన లోకల్ బాయ్ నాని యూట్యూబర్‌గా గుర్తింపు పొందాడు. సముద్రంలో చేపల వేటతో పాపులర్ అయ్యాడు. ఇటీవల బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ ఒక వీడియోను రూపొందించారు. యువతను తప్పుదోవ పట్టిస్తున్న నాని తీరుపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారిసజ్జనార్ తప్పు పట్టారు. గతంలో బయ్యా సన్నీ యాదవ్ పేరున్న మరో యూ ట్యూబర్ తీరును కూడా సజ్జన్నార్ ఖండించారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రచారం చేయడాన్ని సజ్జన్నార్ తప్పు పట్టారు. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తన డిమాండ్లు వచ్చాయి.

**సైబర్ క్రైమ్‌కు బాధితుల ఫిర్యాదు..**

**ఈ వ్యవహారంపై ఫిబ్రవరి 21న కొంతమంది సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కోసం వాటి నిర్వాహకుల నుంచి కొంత డబ్బు ముట్టినట్లుగా దర్యాప్తులో గుర్తించారు. దీంతో శనివారం నానిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మరికొంత మంది యూట్యూబర్లు కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసినట్లు పోలీసులు గుర్తించారు.**

**విశాఖకు చెందిన వాసుపల్లి నాని గతంలో మీడియాలో నిలిచాడు. ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి నాని కారణం అంటూ ప్రచారం జరిగింది. ఆ తర్వాత వివాదం సద్దుమణిగింది. తాజాగా విశాఖ నగరానికి చెందిన ఓ యువకుడు డఫాబెట్, పారీ మ్యాచ్, మహదేవ్ బుక్, రాజాబెట్ వంటి ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లలో బెట్టింగ్ పెట్టి ఇప్పటి వరకు రూ.2 కోట్లు వరకు పోగొట్టుకొని అప్పుల పాలయ్యాడు.**

**తక్కువ పెట్టుబడితో లాభాలంటూ ప్రచారం..**

**తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చంటూ నాని ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ ఖాతాల్లో వీడియో అప్‌లోడ్ చేశాడు. దీనిపై ఆ యువకుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇలాంటి ప్రచారం వల్ల యువత ప్రభావితమయ్యే అవకాశం ఉందని, నానిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నానిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు తక్షణం వీడియోలను తొలగించాలని ఆదేశించడం పోలీసులు గుర్తించారు.**

**దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్ ద్వారా కలర్ ప్రిడిక్షన్ బెట్టింగ్ యాపను ప్రమోట్ చేశాడని, అందుకు డబ్బు కూడా తీసుకున్నట్టు గుర్తించారు. దీంతో నానిని అరెస్ట్ చేసి శనివారం రాత్రి రిమాండ్‌కు పంపారు. మరికొందరు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలడంతో వారిపైనా త్వరలో చర్యలు తీసుకుంటామని సీపీ శంఖబ్రత బాగ్చి వివరించారు. తమ సొంత ప్రయోజనాల కోసం యువతను తప్పదారి పట్టించడం, బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.**

# వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు



వైసీపికి ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదని, ప్రజలు ఇస్తే వస్తుందని, అత్యధిక మెజార్టీ ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని, గతంలో ప్రభుత్వాన్ని పాలించాము కాబట్టి ప్రతిపక్షంగా గుర్తించాలంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ వ్యవహరించిన తీరు సమంజసంగా లేదన్నారు.

**రెండో అతిపెద్ద పార్టీ జనసేన...**

జనసేన కంటే ఒకసీటు ఎక్కువ వచ్చినా వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కేదని, ప్రస్తుతం ఏపీలో రెండో అతి పెద్ద పార్టీ జనసేన ఉందని, వైసీపీది సరైన విధానం కాదని, దానిని ప్రజలు తెలుసుకోవాలని, ప్రతిపక్ష హోదా రావడం ఎలా సాధ్యమన్నారు.

21 సీట్లు ఉన్న జనసేన, 11 సీట్లు ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందన్నారు. ప్రతిపక్ష హోదా రాకున్నా, ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చారని, వారి స్థాయికి తగ్గట్టు ప్రశ్నలు అడిగే అవకాశం ఇస్తారని, గతంలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ సమయం ఇచ్చారని, సభకు జగన్ రావడానికి అనుమతించారని గుర్తు చేశారు.

**ఐదేళ్లలలో ప్రతిపక్ష హోదా రాదు...**

వైసీపీ సభ్యులు హుందాగా ప్రవర్తించాలని, లోటుపాట్లు ఉంటే సభలో చెప్పాలన్నారు. వైసీపీ వ్యవహార శైలి సమంజసంగా లేదని, సభలోకి రాగానే గొడవ పెట్టుకోవాలనుకోవడం సరికాదని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని, 11 సీట్లతో ప్రతిపక్ష ఇవ్వరని, చంద్రబాబు, జనసేన నిర్ణయించేది కాదని, దానికి రూల్స్, నియమ నిబంధనలు ఉన్నాయని పవన్ స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటయ్యే సమయంలో, పార్లమెంటరీ పక్షంలో ఎన్డీఏ నాయకుడిని ఎన్నుకునే సమయంలో ప్రధానితో పాటు జనసేన పార్టీ నాయకుడిగా తాను కూర్చొన్నానని, అదే సమయంలో మంత్రిగా ప్రమాణం చేసేటపుడు ప్రధాని పక్కన కూర్చోబెట్టలేదని.. డిప్యూటీ సీఎంగా, మంత్రిగా ప్రమాణం చేసే సమయంలో ప్రధాని పక్కన కూర్చోబెట్టలేదని మంత్రులతో పాటే కూర్చోబెట్టారని గుర్తు చేశారు.

**నాకు ప్రోటోకాల్ ఉండదు... మంత్రులతో సమానమే..**

అసెంబ్లీకి వచ్చినపుడు స్పీకర్ తనను రావాలని పిలిచినా తాను ఆయనతో పోలేదని, డిప్యూటీ సీఎంకు ప్రోటోకాల్ లేదని, వైసీపీకి కూడా ప్రోటోకాల్ రాదని, ప్రజలు దానిని ఇవ్వలేదన్నారు. వారిని అవమానించాలని, తగ్గించాలని లేదని 175 సీట్లలో 11 సీట్లు మాత్రమే వారికి ఇచ్చారన్నారు.

తనకు ప్రోటోకాల్ విషయం మీద అవగాహన ఉందన్నారు. డిప్యూటీ సీఎంకు ప్రోటోకాల్ ఉండదని, తానే దానిని బ్రేక్ చేయనని, వైసీపీ వారు కూడా హోదా ఇవ్వడం కుదరదని గుర్తించాలన్నారు. వైసీపీ చెబుతున్నట్టు చేయాలంటే వారు జర్మనీ వెళ్లాలని, అలాంటి వెసులుబాటు రాజ్యాంగంలో లేదని, వాళ్లు అలాగే కావాలని పట్టుబడితే జర్మనీ వెళ్లాలన్నారు.

# గవర్నర్ ప్రసంగాన్ని వైసీపీ అడ్డగింత

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. సమావేశాలకు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కూడా హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగం మొదలైన వెంటనే వైసీపీ సభ్యులు సభలో నినాదాలు ప్రారంభించారు. దీంతో సభలో నిరసనల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని సభలో వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. ప్రతిపక్షాన్ని గుర్తించండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ సభను బహిష్కరించింది. అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాక 11 నిమిషాల పాటు వైసీపీ సభ్యులతో కలిసి జగన్ అసెంబ్లీలో ఉన్నారు.

గవర్నర్ ప్రసంగంలో ముఖ్యంశాలు

ంధ్రప్రదేశ్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు అపూర్వమైన ఆధిక్యాన్ని అందించారని, చంద్రబాబు నాయుడు నాయకత్వంపై, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై, NDA ప్రభుత్వ సంకీర్ణంపై వారి విశ్వాసం మరియు విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నరేంద్ర చంద్రబాబుగా పేర్కొన్నారు.

ఈ ప్రభుత్వానికి లభించిన అఖండమైన మరియు చారిత్రాత్మక మెజారిటీ ప్రజల సంకల్పానికి నిదర్శనం మాత్రమే కాదు, గత పాలన యొక్క దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా బలమైన ప్రకటన కూడా అని గవర్నర్ పేర్కొన్నారు.

గత పాలనలో అన్ని రంగాల్లో దుర్వినియోగం కారణంగా మనం ఎదుర్కొన్న ప్రమాదకరమైన పరిస్థితి గురించి గవర్నర్ అసెంబ్లీలో వివరించారు. గత 5 సంవత్సరాలలో (201924) జరిగిన దుష్పరిపాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచున ఉంచిందని హైలైట్ చేసినట్టు చెప్పారు.

**శ్వేత పత్రాల విడుదల...**

గత ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన నష్టం ఎంత తీవ్రంగా ఉందో ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశారని ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక నిర్వహణలో తీవ్ర దుర్వినియోగం; రాష్ట్ర వనరుల మళ్లింపు; సహజ వనరులను దోచుకోవడం ద్వారా రాష్ట్ర ఆదాయాల కోత; ఎక్సైజ్ మరియు ఇసుక తవ్వకాలలో లోపభూయిష్ట విధానాలు; ప్రభుత్వ పన్నులను మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్ ఆదాయాన్ని తగ్గించడం వివరించాయన్నారు.

అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం; భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం; కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్లింపు; అన్ని ప్రాజెక్టులను నిలిపివేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం; ఇంధన రంగాన్ని నాశనం చేయడం; 1.35 లక్షల కోట్ల భారీ పెండింగ్ అప్పులను ప్రజలకు వివరించినట్టు చెప్పారు.

అధికారంలో మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో నా ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాలను అమలు చేయడం, ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర పునరుజ్జీవనం కోసం స్థిరంగా పనిచేయడం ప్రారంభించిందని చెప్పారు.

బ్రాండ్ ఆంధ్ర గత వైభవాన్ని పునరుద్ధరించడం లక్ష్యంగా మొదటి కొన్ని రోజుల్లోనే, మా నిబద్ధతలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మెరుగుదలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నామని చెప్పారు.

**సూపర్ సిక్స్ హామీల అమలు..**

సామాజిక భద్రతా పెన్షన్లను రూ. 4,000కి పెంచడం, 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్‌సిని ప్రకటించడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణన నిర్వహించడం, 204 అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించడం, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం లక్ష్యం మరియు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

గత ఎనిమిది నెలల్లో, తమ ప్రభుత్వం మునుపటి పాలకుల దుష్ప్రవర్తన మరియు దుష్పరిపాలన నుండి జవాబుదారీతనం మరియు సుపరిపాలన ద్వారా అభివృద్ధి పథం వైపు రాష్ట్రాన్ని తిరిగి నడిపించడంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. గత పాలన నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాలలో 74 పథకాలను రూ. 9,371 కోట్ల అప్పులను తొలగించడం ద్వారా మేము పునరుద్ధరించామని చెప్పారు.

# ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**



ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. ''ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష'' అని తెలిపారు.

**కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించిన గవర్నర్**

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ''ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూతనిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నాం'' అని గవర్నర్ వెల్లడించారు.

**11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్!**

అనర్హత వేటు తప్పించుకునేందుకు అసెంబ్లీకి వచ్చారనే విమర్శల మధ్య.. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

**సూపర్ సిక్స్ హామీల అమలు..**

సామాజిక భద్రతా పెన్షన్లను రూ. 4,000కి పెంచడం, 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్‌సిని ప్రకటించడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణన నిర్వహించడం, 204 అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించడం, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం లక్ష్యం మరియు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

గత ఎనిమిది నెలల్లో, తమ ప్రభుత్వం మునుపటి పాలకుల దుష్ప్రవర్తన మరియు దుష్పరిపాలన నుండి జవాబుదారీతనం మరియు సుపరిపాలన ద్వారా అభివృద్ధి పథం వైపు రాష్ట్రాన్ని తిరిగి నడిపించడంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. గత పాలన నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాలలో 74 పథకాలను రూ. 9,371 కోట్ల అప్పులను తొలగించడం ద్వారా మేము పునరుద్ధరించామని చెప్పారు.

**రాజధాని నిర్మాణం...**

ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వచ్చాయన్నారు. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి మరియు బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని తిరిగి నిర్మించడానికి మేము రూ. నీటిపారుదల, రోడ్లు మరియు ఇతర పనులకు సంబంధించి 10,125 కోట్లు. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రూ. 2,488 కోట్ల అప్పులను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేసిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో NDA హామీ ఇచ్చినట్లుగా, రాజధాని అమరావతి మరియు పోలవరం నీటిపారుదల ప్రాజెక్టులను తిరిగి పట్టాలపైకి తీసుకువచ్చారు. స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ మరియు రైల్వే జోన్ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. స్థిరమైన వృద్ధి మరియు శ్రేయస్సును నడిపించే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా మేము బలమైన పునాది వేసామన్నారు.

**పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం...**

మా ప్రయత్నాలు ఇప్పటికే ఫలితాలను చూపిస్తున్నాయని గర్వంగా చెబుతున్నానని గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, గ్రీన్కో గ్రూప్, BPCL, TCS మరియు ఇతర ప్రపంచ దిగ్గజాలను భారీ పెట్టుబడులతో ఆకర్షిస్తున్నామని చెప్పారు.

ఈ రోజు వరకు, పెట్టుబడిదారులు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఒప్పందం చేసుకున్నామని, 4 లక్షలకు పైగా ఉద్యోగాలకు అవకాశం ఉందన్నారు. 202425 సంవత్సరానికి మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ రూ.16 లక్షల కోట్లకు విస్తరించిందని, గత సంవత్సరం రూ.14.22 లక్షల కోట్లు ఇది 12.94% నామమాత్రపు వృద్ధి రేటు అని పేర్కొన్నారు.

తలసరి ఆదాయం కూడా రూ.2.68 లక్షలకు పెరిగిందని ఇది గత సంవత్సరం రూ.2.37 లక్షలన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు 15.86%, పరిశ్రమలు 6.71% మరియు సేవలు 11.70% వృద్ధి చెందాయని అన్ని కీలక రంగాలలో బలమైన పనితీరు ద్వారా ఈ పురోగతి సాధించినట్టు చెప్పారు.

# ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా ఆమోదం.. దినేష్‌కుమార్ బదిలీ

**ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవితో పాటు తెదేపా ప్రాథమిక సభ్యత్వం, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పదవి నుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు తెదేపా అధినేత, సీఎం చంద్రబాబుకు తన రాజీనామా లేఖను పంపించారు. "వ్యక్తిగత కారణాలతో తెదేపా ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవులకు రాజీనామా చేస్తున్నాను. మీరు నాపై ఉంచిన విశ్వాసం.. అందించిన మద్దతుతో పాటు కీలక బాధ్యతలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెదేపా మరింత బలంగా ఎదిగి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తున్నాను. ఇకపై పూర్తిగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతాను. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ఉద్దేశం లేదు" అని జీవీరెడ్డి పేర్కొన్నారు.**

**వివాదంపై సీఎం వద్దకు చేరిన నివేదిక**

**ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి చేసిన రాజీనామాకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆ సంస్థలో జరుగుతున్న వివాదంపై నివేదిక సీఎం చంద్రబాబు వద్దకు చేరింది. ఫైబర్ నెట్ ఎండీ దినేష్‌కుమార్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయన్ను జీఏడీకి రిపోర్ట్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.**




# ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరి విడనాడాలి లియాఫీ పాలసీదారులకు బోనస్ పెంచాలి

**ఎమ్మిగనూరు : ఫిబ్రవరి 24(హంస వాయిస్ ):** ఎల్ఐసి ఏజెంట్ సమస్యల పరిష్కారంలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరి విడనాడాలని లియాఫీ డివిజనల్ ఉపాధ్యక్షులు ఆంధ్రయ్య, జోనల్ మెంబర్ సోమన్న, బ్రాంచ్ కార్యదర్శి జయన్న, ఆర్థిక కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం లియాసి ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యాలయం ముందు మార్చి 19న ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించు చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించి ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చలో ఢిల్లీలో జరగబోయే రామ్ లీలా మైదానం లో పాలసీ దారులకు బోనస్ రేట్లు పెంచడం, కనీస ఎండోమెంట్ భీమా రెండు లక్షలుకు పెంచడం ఒక లక్ష భీమాను తీసి వేయడం ,పాలసీదారు లకు భీమా వయో పరిమితి తగ్గించడం వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ నాయకులు హరినాథ్, ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్ సులేమాన్, మల్లికార్జున గౌడ్ దస్తగిరి,ప్రసాద్ స్వామి, ప్రభాకర్, ఇందిరావతమ్మ, వెంకటేష్, భీమన్న, పి గోపాల్, సుదర్శన్ రావు, , మునయ్య, సిబి నాగన్న, గోపాల్, ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీల కు అప్పగించవద్దు: సిఐటియు



**ఎమ్మిగనూరు , ఫిబ్రవరి 24(హంస వాయిస్ ):** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించొద్దని సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు, ఏపీ మున్సిపల్ యూనియన్ నాయకులు జై నాగరాజు, కే ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద నినాదాలు చేసి పోస్ట్ బాక్స్ లో ఉత్తరాలు వేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో సమ్మె సందర్భంగా టిడిపి నాయకులు హామీలు ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి 9 నెలలు కావస్తున్న హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు బి మునీంద్ర సాల్మన్ రంగస్వామి కాజా ఎస్ సల్మాన్ గోరా భాష లక్ష్మన్న మ హేష్ నాయుడు పల్లవి రాజు జయన్న ఉరుకుంద ఆదెన్న శివపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతు అసెంబ్లీలో వినిపిద్దాం

**అమరావతి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో సభ్యులకు దిశానిర్దేశం పార్టీ అధ్యక్షుడే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. 'అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జనసేన పార్టీ సామాన్యుడి గొంతుగా ఉండాలని, ప్రజల సమస్యలను, ఆకాంక్షలను, ఆశలను, సంక్షేమాన్ని, చట్టసభల్లో వినిపించేలా పార్టీ తరపున ఎన్నికైన ప్రతి శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యులు చర్చల్లో పాల్గొనాలని సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.శాసనసభ సంప్రదాయాన్ని, మర్యాదను కాపాడుతూ హుందాగా ముందుకు వెళ్దామని నేతలతో పవన్ చెప్పారు. చట్ట సభలలో ఎంత విలువైన చర్చలు జరిగేవో ఒకసారి అందరూ పరిశీలించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకొని చర్చల్లో పాల్గోవాలని సూచించారు.బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి మొదలవుతున్న తరుణంలో జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ముందుగా పార్టీ పీఏసీ చైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం చేస్తూ.. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ విధివిధానాలు అనుసరించి చర్చల్లో బలంగా పాల్గొనాలని, పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో ముందుకు వెళ్లాలని సూచించారు.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అంకిత భావంతో పని చేస్తున్నారు అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మనందరం కట్టుబడి ఉండాలని తెలిపారు. ఆ స్ఫూర్తి మనం పాల్గొనే చర్చల్లో కనిపించాలి అన్నారు.

''శాసనసభ్యులు మాట్లాడే ప్రతి పదం ఎంతో ప్రభావవంతమైనది. చట్టసభల్లో మాట్లాడే భాష విషయంలో, వాడే పదాల విషయంలో సభ్యులు జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం అభ్యంతరకర పదజాలం వాడవద్దు. హుందా అయిన భాష, గౌరవంతమైన పదాలను నాతో సహా ప్రతి ఒక్కరూ వినియోగించాలి. చట్టసభల్లో మనం మాట్లాడే ప్రతి విషయాన్ని ప్రజలంతా చూస్తున్నారని, వారి ఎదురుగా మనం మాట్లాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వైసీపీ దిగజారుడు భాష వాడింది. ఆ తరహా భాష వద్దని పవన్ కళ్యాణ్ సభ్యులకు సూచించారు.

**వైసీపీవి బురద రాజకీయాలు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో వైసీపీ ప్రజాప్రతినిధులు అప్పట్లో వాడిన భాష, వ్యవహరించిన విధానం ప్రజలంతా గమనించారు. వారు పూర్తిగా బురదలో కూరుకుపోయారు. వారి బురద మనకు అంటించాలని చూస్తారు. వారి బురద రాజకీయాలకి పడకుండా, వారు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా హుందాగా వ్యవహరించాలి. వైసీపీ ప్రజాప్రతినిధులు బూతులు, అసభ్య పదజాలంతో ఈ బడ్జెట్ సమావేశాల్లో రెచ్చగొట్టినా సంయమనం పాటించంచాలన్నారు.

వైసీపీ వాళ్లు దిగజారుడు వ్యాఖ్యలు చేసినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. వారు ఏదో అన్నారని మీరు దిగజారి ఇష్టానుసారం భాషను వాడొద్దని పవన్ సూచించారు. స్పందించే సందర్భంలో హుందాగా సమాధానం ఇవ్వండి. చట్టసభల్లో మాట్లాడే ప్రతి మాటను జనసేన ప్రజాప్రతినిధులు ఆచితూచి వాడాలి. మనలో ఎక్కువ మంది, నాతో సహా తొలిసారి ఎన్నికైన వారు ఉన్నారని భాష విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ , శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ , హరిప్రసాద్ గైడ్ చేయాలన్నారు.

సీనియర్లతో మాట్లాడండి.. ప్రతి చర్చలో పాల్గొనండి

పార్టీ నుంచి ఎన్నికైన శాసనసభ్యుల్లో సహా చాలామంది కొత్తవారని సభలో చేపట్టే ప్రతి చర్చ సహేతుకంగా జరగాలి. అసెంబ్లీలో ప్రతి నిమిషం చాలా విలువైంది. ప్రజలకు సంబంధించిన అంశాలను జీరో అవర్, ప్రశ్నోత్తరాల్లో లేవనెత్తాలని సూచించారు. అలాగే ఇతర అంశాలకు సంబంధించి జరిగే చర్చల్లో చురుగ్గా పాల్గొనాలని పార్టీలో సీనియర్ రాజకీయ నాయకులున్నారని పవన్ సూచించారు.

**ఏ అంశంలో అయినా సందేహాలు వస్తే సీనియర్లతో చర్చించి, వారి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సభలో నడుచుకోవాల్సిన విధానం, మాట్లాడాల్సిన తీరు, సమస్యలను సభ ముందుకు తీసుకురావాల్సిన విధానం గురించి చర్చించండి. సీనియర్లతో మాట్లాడటం వల్ల సభా సంప్రదాయాలు, విలువైన సమాచారం తెలుస్తుందని అలాగే ప్రజా సంబంధిత అంశాలపై జరిగే చర్చల్లో మాట్లాడటం కూడా ప్రధానం అన్నారు. సమస్యలపై సూటిగా మాట్లాడటం, సమస్యలకి పరిష్కారం చెప్పటం కూడా అవసరం అన్నారు.**

**బడ్జెట్ అధ్యయనం చేయాలి...**

**ప్రతి శాసనసభ్యుడు బడ్జెట్ ను అధ్యయనం చేయాలి. ప్రభుత్వ రాబడులు, ఖర్చులు, శాఖల వారీగా కేటాయింపులు, అప్పులు ఇతరత్ర అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఒకవేళ కొత్తగా ఎన్నికైన సభ్యులకు కొన్ని విషయాల్లో సందేహాలు ఉంటే సీనియర్లను అడిగి తెలుసుకోండి. బడ్జెట్ పై జరిగే పద్దుల చర్చలో పాల్గొనండి. ప్రతి ఒక్కరూ చర్చల్లో భాగస్వాములు కావాలి. సభ్యులు తమకి ఏయే శాఖలపై అవగాహన, ఆసక్తి ఉన్నాయో వాటి ఆధారంగా చర్చల్లో మాట్లాడాలి.**

# ఈ నెల 27 న క్రిష్ణ నందిలో రైతు సంబరాలు (ఎద్దుల బల ప్రదర్శన)

**కర్నూలు, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

బి.కోడూరు క్రిష్ణ నంది అనువంశిక క్షేత్ర అభివృద్ధికి తోడ్పాటునందించిన కే.శే.'చిట్టి బొట్ల ఈశ్వర శర్మ కుమారుడు మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిట్టి బొట్ల భరద్వాజ శర్మ మీడియాతో మాట్లాడుతూ... రాబోయే మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27 వ తేదీ శ్రీశైలం నియోజక వర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో,%ఖజ% కెనాల్ రాష్ట్ర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగా రెడ్డి నేతృత్వంలో క్రిష్ణ నంది దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రైతు సంబరాల కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎద్దుల బల ప్రదర్శనలో భాగంగా రెండు పండ్ల మరియు ఆరు పండ్ల ఎద్దుల పోటీలను నిర్వహించడం జరుగుతుంది. రెండు పండ్ల ఎద్దుల పోటీలను 5 విభాగాలుగా విభజించి,దాదాపు 80 వేల రూపాయల బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.అలాగే ఆరు పండ్ల ఎద్దుల పోటీలలో సుమారు లక్ష పది వేల రూపాయలను 5 విభాగాలలో గెలుపొందిన వృషభ రాజలకు బహుమతిని ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సహకరిచినటువంటి బి.కోడూరు,వెంకటరెడ్డి పేట,తిమ్మాపురం,పుట్టుపల్లె మరియు ఏ.కోడూరు గ్రామ ప్రజలు,అంతే కాకుండా మహానంది,బండి ఆత్మకూరు మండలాల్లో ఉన్నటువంటి నాయకులందరూ కూడా సహకరించి,ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగడానికి ఏర్పాట్లు చేస్తున్న వారందరికీ నా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను..కాబట్టి ఈ కార్యక్రమానికి భక్తా గ్రేసరులు,రైతులు మరియు పరిసర మండల ప్రజలు అందరూ బాగం పంచుకొని జయప్రదం చేయవల్సిందిగా కోరుచున్నాను. నేను ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా,కార్య క్రమ నిర్వహణలో పాలు పంచుకొని స్వామి వారి సేవకు పాత్రున్ని కావాలని ఆకాంక్షిస్తున్నాను. అలాగే ఈ శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే భక్తాగ్రేసరులు,భక్తులకు మరియు వచ్చిన వారందరికీ ఈ మూడు రోజులు శివరాత్రి ఉత్సవ పర్వదినాల్లో ఆలయ ప్రాంగణంలో దాదాపు 11 అన్న సత్రాలు నిర్వహించడం జరుగుతుంది. ఎటువంటి పరిస్థితిలో,ఎంత మంది భక్తులు వచ్చిన మూడు రోజులు బోజన కార్య క్రమాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నటువంటి వివిధ కుల సంఘాల అన్నసత్ర నిర్వాహకులకు దానికి సహకరిస్తున్న అందరికీ కూడా మనః పూర్వక ధన్య వాదాలు తెలియపరుస్తున్నాను. కాబట్టి మీరు బోజన సౌకర్యాలకు ఇబ్బంది కల్గుతుందని



మాత్రం ఎవరూ ఊహించుకోవద్దు. భోజన సౌకర్యాలు టిఫిన్లు,కాఫీలు అన్ని కూడా అన్నసత్రాల వారు అందిస్తున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేయడానికి మీరందరూ ఆహ్వానితులే. వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నానని మాజీ క్రిష్ణ నంది దేవస్థాన చైర్మన్ చిట్టి బొట్ల భరద్వాజ శర్మ తెలిపారు.

# ఎమ్మెల్యే పదవి పోతుందనే భయంతోనే జగన్ అసెంబ్లీకి హాజరు

**చంద్రబాబు పాలనతో సంక్షేమం, అభివృద్ధే అజెండాగా రాష్ట్రం ముందడుగు**

**అసెంబ్లీలోకి నేటి జగన్ రెడ్డి హాజరు లెక్కలోకి రాదు**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్**

**అమరావతీ , ఫిబ్రవరి 24, (హంస వాయిస్)**

రాజ్యాంగం లోని ఆర్టికల్ 190(4) ప్రకారం ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన శాసనసభ్యుడు వరుసగా 60 రోజులు శాసనసభకు హాజరు కాకపోతే చట్టబద్ధంగా అనర్హతకు గురికాబడతాడని తెలిసే జగన్ అసెంబ్లీకి హాజరయ్యాడని..కేవలం తన ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడం తప్ప అందులో ప్రజాకాంక్ష ఎక్కడ కనపడలేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ జగన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. పులివెందుల పులినంటూ తన పేటీఎం బ్యాచ్‌తో ఢంకా మోగించుకుంటున్న జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడుతున్నారు కొండారెడ్డి ప్రశ్నించారు. జగన్ రెడ్డికి తెలియని విషయం ఏంటంటే శాసనసభ స్పీకర్ పోడియం పై ఉండి సభ నిర్వహణ జరిగిన నాడు హాజరయితేనే లెక్కలోకి వస్తుందని. అందుకే హడావిడిగా గవర్నర్ స్పీచ్ కు వచ్చి నా హాజరును లెక్కలోకి తీసుకోండని వింతవాదన చేస్తున్నాడు.

'చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. నాలుగు లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి లక్షలాదిమందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తోంది. ఉచిత ఇసుక, దళిత గిరిజనులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లకు మరమ్మత్తులు, కొత్త సీసీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయి. కేంద్రం నుంచి వేల కోట్ల రూపాయల నిధులు సమీకరిస్తూ సంక్షేమ, అభివృద్ధి పనులను చేస్తూ ముందుకు వెళుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వికృత చేష్టలతో అసెంబ్లీకి రాకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రజాభీష్టం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పై బురద చల్లుతున్నారు. జగన్ వైఖరిని ప్రజలు ఓ కంట కనిపెడుతూనే ఉన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం, ప్రభుత్వాన్ని నిలదీస్తాం అంటూ శాసనసభకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి 2 నిమిషాల కంటే ఎక్కువ అసెంబ్లీలో లేకపోవడం జగన్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం అని నరహరి ప్రసాద్ తీవ్రంగా విరుచుకుపడ్డారు.

'సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయాలేని జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు.? ప్రతిపక్ష హోదా ఉంటేనే శాసనసభకు వస్తాను అంటున్న జగన్ రెడ్డి లాంటి నాయకులు రాష్ట్రంలో ఉండడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. నిజమైన నాయకుడు అంటే గెలిచినా ఓడినా ప్రజల పక్షాన నిలబడి గళం వినిపించాలి. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 23 మంది ఎమ్మెల్యేలతోనే చంద్రబాబు నాయుడు ప్రజల తరపున గళం విప్పలేదా?. కానీ అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం లో ప్రశ్నించడానికి ఏమీ లేదు అని తెలుసుకున్న జగన్ శాసనసభ నుంచి



వాకౌట్ చేయక తప్పలేదు. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలకు ఏ మాత్రం సరిపడని వ్యక్తి. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో అభివృద్ధి సంక్షేమం అజెండాగా నేడు రాష్ట్రం దేదీప్యమానంగా వెలుగుతుందని, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగు పెడుతుందని ఉద్ఘాటించారు.

# భూతల స్వర్గం అలంపూర్ క్షేత్రం

## -25 వ తేదీ నుండి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## - బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్న ఆలయ అధికారులు

దక్షిణ కాశీగా శ్రీశైలం మహా క్షేత్రానికి పశ్చిమ ద్వార క్షేత్రం గాను తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద శైవ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతూ భూతల స్వర్గాన్ని తలపించే నవలింగ దివ్యధామ మైన అలంపురం క్షేత్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి కాక తెలంగాణ వ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్ రాయచూరు ప్రాంతాల నుండి కూడా భక్తులు ఈ క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చి ఇక్కడ బాల బ్రహ్మేశ్వర స్వామివారికి రుద్ర అభిషేకాలు జోగులాంబ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తుంటారు. 30 వేల నుండి 50 వేల మంది దాకా భక్తులు ఆలయాన్ని దర్శించుకునే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు సాధారణ దర్శనాలకు అభిషేకాలకు ప్రత్యేక దర్శనాలకు శీఘ్రదర్శనలు అతి శీఘ్ర దర్శనాలకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. కాగా సోమవారం ఈ క్యూలైన్లను స్థానిక తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ ఆలయ ఈవో చైర్మన్ ప్రధాన అర్చకులు ఆలయ పాలకమండలి సభ్యులు పరిశీలించారు. తుంగభద్ర నదిలో నీటి నిల్వ శాతం తక్కువగా ఉండటం నదిలో అక్కడక్కడ ప్రమాదకరపు గుంతలు ఉండటం చేత ప్రమాద సూచికలను తెలియజేసే సూచిక బోర్డులతో పాటుగా నది తీరంలో వాటర్ షవర్ లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి రోజు ఉదయం 5 గంటల నుండి లింగోద్భవన కాలం అంటే అర్ధరాత్రి ఒంటిగంట వరకు స్వామివారికి రుద్రాభిషేకాలు నిరంతరంగా జరుగుతూనే ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా మహాశివరాత్రి రోజు జాగరణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు దీక్షా విరమణ చేసేందుకు శ్రీశైల పశ్చిమ ద్వార క్షేత్రమైన అలంపురం పుణ్యక్షేత్రంలో కూడా తగు ఏర్పాట్లు చేశారు. లింగోద్భవన కాలంలో ప్రధాన ఆలయమైన బాల బ్రహ్మేశ్వర స్వామి వారి శిఖరాగ్ర భాగం నుండి శివజ్యోతిని ఆకాశంలోకి వదిలేందుకు ఏర్పాటు చేశారు శివజ్యోతిని దర్శించుకున్న భక్తులు మాల విరమణను నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాల కొరకు నవబ్రహ్మ గోశాల బ్రహ్మేశ్వర ఉద్యానవనం మధ్య విశాలమైన యాగశాలను ఏర్పాటు చేశారు అక్కడ ఐదు రోజుల పాటు ఆవాహిక దేవత హోమాలు ప్రతిరోజూ, త్రికాల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆలయంలో ప్రతిరోజు త్రికాల సమయాల్లో ఆలయం చుట్టూ అష్టదిక్పాలకులకు ఉత్సవ బలి బేరి మంగళ వాయిద్యాల మధ్య బలిహీన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ప్రతిరోజు గుండా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారు భక్తులను అనుగ్రహించేందుకు రథోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే ఈ యొక్క బ్రహ్మోత్సవాలపై విస్తృతస్థాయిలో ప్రచారం చేశారు. జాతీయ రహదారిని అనుకుని ఉన్న అలంపురం చౌరస్తా దగ్గర విద్యుత్ దీపాలతో స్వాగతం తోరణాన్ని దేదీప్యమానంగా అలంకరించారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానాలు, అల్పాహారాలు, ప్రసాదాలు నిమ్మరసం, మజ్జిగ ప్యాకెట్లు, ఇచ్చేందుకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేశారు.

శ్రీశైల మహా క్షేత్రానికి పశ్చిమ ద్వారా క్షేత్రంగా విరసిన ఈ ఆలయాలు దక్షిణ కాశీగా పిలవబడు





## ఆలయ చరిత్ర :-

**పూర్వం బ్రహ్మదేవుడు మునీశ్వరుల శాపగ్రస్తమ్ చేత బ్రహ్మత్వాన్ని కోల్పోతారు. ఈ క్రమంలో మళ్లీ తిరిగి బ్రహ్మత్వాన్ని సంపాదించుకునేందుకు ఉత్తర వాహిని తుంగభద్రా నది తీరమైన ప్రస్తుత అలంపురం పుణ్యక్షేత్రంలో బ్రహ్మదేవుడు పరమేశ్వరుల గురించి గొప్ప తపస్సును ఆచరిస్తాడట. బ్రహ్మదేవుడి తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై బ్రహ్మకు బ్రహ్మత్వాన్ని ప్రసాదిస్తాడట. బ్రహ్మ ప్రేరణ చేత ఇక్కడ స్వామి వారు స్వయంగా ఉద్భవించారు కాబట్టి బ్రహ్మేశ్వరుడు అనే పేరు వచ్చింది .. విగ్రహం చిన్నగా ఉండడం చేత బాలబ్రహ్మేశ్వరుని కూడా పిలుస్తున్నారు. అన్ని లింగాలకు భిన్నంగా ఇక్కడ ఈశ్వరుడు "గోష్పాదముద్రిక రసాత్మక లింగం"... అంటే ఆవు పాదం వేస్తే ఎలాంటి ఆకృతి కలిగి ఉంటుందో ఆ యొక్క ఆకృతిలో ఇక్కడ స్వామి వారు ఉద్భవించారు. ఈ విగ్రహానికి అభిషేకం చేసిన తర్వాత పరమేశ్వరుడికి పై భాగంలో ఉన్న ధారా పాత్రలో నీటిని తొలగించినప్పటికీ కొంత సమయం తర్వాత విగ్రహంలో నుండి ఒక రకమైనటువంటి తేమ ఉండటం గమనించవచ్చు.. ఇలా పూర్వం విగ్రహం నుంచి కొన్ని రకాలైన రసాలు వెలబడుతుండగా ఈ ప్రాంతానికి రససిద్దులు రావడం జరిగింది. వారి దగ్గర ఉన్న "పరుషవేధి" మూలిక సహాయం చేత కొన్ని రకాలు అయినటువంటి ప్రయోగాలు జరిపి బ్రహ్మేశ్వరుడు విగ్రహం నుంచి బంగారాన్ని తయారు చేశారట. ఇలా తయారు చేసిన బంగారం చేత ఇదే ప్రాంగణంలో బాలబ్రహ్మేశ్వరుడి ఆలయంతో పాటుగా చుట్టుముట్టు అదనంగా మరొక ఎనిమిది ఆలయం నిర్మాణం చేశారు. ఇందులో ప్రధానంగా బాల బ్రహ్మ, గరుడ బ్రహ్మ, వీర బ్రహ్మ, విశ్వ బ్రహ్మ, కుమార బ్రహ్మ, తారక బ్రహ్మ, పద్మ బ్రహ్మ, ఆర్క బ్రహ్మ, స్వర్గ బ్రహ్మ, ఇలా తొమ్మిది ఆలయాల సముదాయం చేత నవలింగ దివ్యధామంగా నవబ్రహ్మ ఆలయాల సముదాయంగా పిలవబడుతున్నాయి. యావత్ ప్రపంచంలోనే నవబ్రహ్మలయాలు ఒక అలంపురం పుణ్యక్షేత్రంలో తప్ప మరి ఎక్కడా లేవు. ఈ నవబ్రహ్మలయాలు అనేవి నవగ్రహాలకు అధిష్టానదైవంగా చెప్పబడుతున్నాయి. నవబ్రహ్మ ఆలయాలను కూడా దర్శించుకుని అందుకు ప్రధానమైన బాల బ్రహ్మేశ్వరుని అభిషేకించిన నవగ్రహ ఈతి బాధలు అన్నీ కూడా ఏకకాలంలో తొలగిపోతాయని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. అదేవిధంగా ఇక్కడి పుణ్యక్షేత్రంలో అనేక శివలింగాలు దర్శనమిస్తాయి. ఎక్కడ ఏ లింగాన్ని నిశితంగా పరిశీలించినా ప్రతి లింగం పైన బ్రహ్మ సూత్రం కలిగి ఉండడం ఈ క్షేత్రం యొక్క గొప్పతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అందుకే ఈ క్షేత్రంలో చండీ ప్రదక్షిణ సోమసూత్ర0 వంటి నిబంధనలు వర్తించదు. అంతేకాకుండా ఇక్కడి సంగమేశ్వరాలయం మరియు 24 ఆలయాల సముదాయమైన పాపనాసి ఆలయం నగరేశ్వరాలయం కంచి కామాక్షి వెంకటేశ్వర స్వామి దత్తాత్రేయుడు, సూర్యనారాయణ స్వామి, యోగ నరసింహస్వామి వంటి ఆలయాలు అనేకం దర్శించుకోవచ్చు.**




తున్నాయి. స్కాంద పురాణంలోని శ్రీశైలం సనాత కుమార సంహిదంలో ఈ విధంగా చెప్పబడింది.

**"బ్రహ్మేశోయం స విశ్వేశః
సా కాశీ హేమలపురి
సా గంగ తుంగభద్రేయం
సత్యమేతం నాశంసయః"**

**అంటే....**

కాశీలోని విశ్వేశ్వరుడు అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరుడు సమానమైనటువంటి శక్తి కలవారు. అక్కడ కాశీ అయితే ఇక్కడ హేమలాపురం ( ప్రస్తుత ఆలంపురం ) అక్కడ ఉత్తర వాహిని గంగా నది ప్రవహిస్తుండగా అలంపూర్లో ఉత్తర వాణి తుంగభద్రా నది ప్రవహిస్తుంది. అష్టాదశ శక్తి పీఠాలలో కాశీలో అమ్మవారు విశాలాక్షి కొలువై ఉండగా, అలంపురంలో శక్తిపీఠంగా జోగులాంబ అమ్మవారి భక్తులకు దర్శనమిస్తున్నారు. కాశీలో ఉన్న అనేక వంటి పోలికలకు తత్ సమానంగా అలంపురంలో అగుపిస్తుండడం చేత ఈ క్షేత్రానికి దక్షిణ కాశీగా పిలవబడుతుంది.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తొలిరోజు అనగా 25వ తేదీ ఉదయం 8 గంటల నుండి ఆనతి స్వీకరణ గోమాతకు పూజలు ఆలయ ప్రదక్షిణలు యాగశాల ప్రదక్షణలు గణపతి పూజ పుణ్యాహవాచనం రిత్విక్ వరణ మహా కలశ స్థాపన మృత్ సంగ్రహణ అంకురారోపణ షట్ పాత్ర ప్రయోగం, ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు ఉంటాయి.

26వ తేదీ మహాశివరాత్రి రోజు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు రుద్రాభిషేకాలు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు యామకాల పూజలు నిర్వహించబడతాయి. 27వ తేదీ తెల్లవారుజామున జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం ఉంటుంది. అనంతరం అదే రోజు నంది వాహనంపై సాయంత్రం రావణ వాహనంపై పురవీర్లగుండా రథోత్సవం నిర్వహించబడతాయి. 27వ తేదీ సాయంత్రం తీరు మైదానంలో పెద్ద ఎత్తున రథోత్సవం ఉంటుంది. 28వ తేదీ ఉదయం సాయంత్రం రథోత్సవం పారువేటటువంటి కార్యక్రమాలు ఉంటాయి. ఒకటవ తేదీ తీర్థావళి త్రిశూల స్నానం ధ్వజ అవరోహణ పూర్ణాహుతితో కార్యక్రమాలు పరి సమాప్తి అవుతాయి.

దిండిగల్ ఆనంద్ శర్మ
ఫ్రీ ల్యాన్స్ జర్నలిస్ట్



# నాడు తొందరపాటు... నేడు దిద్దుబాటు!

సాంకేతిక అభివృద్ధిలో దేశాలు పోటీ పడవచ్చు. కానీ, ఆ పోటీలో పిల్లలు పావులు కాకూడదు. రోజురోజుకీ మారిపోతున్న టెక్ ప్రపంచానికి దీటుగా రేపటి పౌరుల్ని తీర్చిదిద్దాలని భావించి ఆ దిశగా హడావుడిగా అడుగేసిన దేశాలు ఇప్పుడు తమ పద్ధతులను మార్చుకుంటున్నాయి. సంప్రదాయ బోధన విధానాలకు జై కొడుతున్నాయి.

'కన్నా... షికారుకెళ్దాం పద. ప్రకృతి పాడే సరిగమల్ని, శ్రుతిలయల్ని విందాం...' అంటూ తమ చిన్నారిని బయటకు తీసుకెళ్లేవారట జపనీస్ విద్యావేత్త సొసాకు కొబయాషి. గాలికి కదిలే ఆకుల రెపరెపలు, ప్రవహించే నీటి గలగలలు, రంగులు మారే ప్రకృతి అందాలు... ఇవన్నీ పిల్లలు అనుభూతి చెంది నేర్చుకోవాలన్నది ఆయన ఉద్దేశం. ఆయనే కాదు, చాలామంది విద్యావేత్తలు పిల్లలు ప్రకృతికి దగ్గరగా సహజంగా ఎదగాలని చెబుతారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి కాదు కదా, మనుషులకూ దూరంగా డిజిటల్ తెరల మధ్య గడిచిపోతోంది బాల్యం. 'సాంకేతికంగా ప్రపంచం వేగంగా మారిపోతోంది, పిల్లల్నీ దానికనుగుణంగా సిద్ధం చేయాలి' అని భావించిన చాలా దేశాలు కంగారుగా కిండర్‌గార్టెన్ స్థాయినుంచే విద్యాబోధనను డిజిటలైజ్ చేశాయి. బడిలో నల్లబల్ల, పాఠ్యపుస్తకాల స్థానాన్ని కంప్యూటర్లూ ట్యాబ్‌లూ ఆక్రమించాయి. టీచర్ల బదులు రోబోలు పాఠాలు చెబుతున్నాయి. హోంవర్కులతో సహా చదువంతా ఇలా తెరమీదే జరుగుతున్నప్పుడు ఇంటికెళ్లాక స్మార్ట్‌ఫోన్ వాడకుండా ఎలా ఉంటారు? సోషల్ మీడియా, వీడియో గేములు వారిని ఆకర్షించకుండా ఎలా ఉంటాయి? ఫలితంగా విద్యార్థులు తెరలతో గడిపే సగటు సమయం పలుదేశాల్లో తొమ్మిది, పది గంటలకు చేరుతోంది. పెరిగే పిల్లలు పెద్దల్ని అనుకరిస్తారన్నది అందరికీ తెలిసిందే. మరి పెద్దలే మెలకువగా ఉన్న సమయంలో 42 శాతాన్ని తెరలకు కళ్లప్పగిస్తుంటే పిల్లలు మాత్రం వాటికి దూరంగా ఎలా ఉంటారు! అన్నిటికన్నా విచారకరమైన విషయం... ప్రపంచవ్యాప్తంగా రెండేళ్ల లోపు చిన్నారుల్లో అక్షరాలా సగం మంది స్మార్ట్ ఫోన్లతో ఆడుకోవడం. ఈ పరిస్థితి ఇంకెన్ని జీవనశైలి సమస్యలకు దారితీస్తుందోనన్నది నిపుణుల ఆందోళన.

**పదిహేనేళ్ల క్రితమే...**

స్వీడన్ 2009లోనే డిజిటల్ విద్యాబోధన వైపు మళ్లింది. స్కూళ్లను ఆధునికత బాట పట్టించింది. పాఠ్యపుస్తకాలను పూర్తిగా తొలగించి తరగతి గదిలో కంప్యూటర్లను ప్రవేశపెట్టింది. పిల్లల చేతికి ట్యాబ్‌లిచ్చింది. పాఠాలు వినడం, నోట్సు రాసుకోవడం, కోడింగ్ నేర్చుకోవడం... అన్నీ తెరలమీదే. రేపటి సమాజానికి దీటుగా భావి పౌరుల్ని సిద్ధం చేయాలనే ఆశయం స్పష్టంగానే ఉంది. ఈ విధానం పిల్లల్లో చదువు పట్ల మరింత ఉత్సాహాన్ని, ఆసక్తిని కలిగిస్తుందని ప్రభుత్వం భావించింది. డెన్మార్క్, స్విట్జర్లాండ్, ఐర్లాండ్, నార్వేలాంటి దేశాలు కూడా స్వీడన్‌ని అనుసరిస్తూ యుద్ధప్రాతిపదికన బోధనా విధానాలను మార్చేశాయి.

స్కూళ్లలోనూ ఇళ్లలోనూ గ్యాడ్జెట్స్‌ని వాడటం వల్ల పిల్లలు సగటున రోజుకు ఏడెనిమిది గంటలు ఆ పరికరాలతో గడపడం మామూలు విషయమైపోయింది. దాదాపు దశాబ్దం పాటు ఈ 'డిజిటల్ ఫస్ట్' విధానంతో ప్రయోగాలు చేశాక నెమ్మదిగా దాని ప్రభావంపై వెనుదిరిగి పరిశీలించడం మొదలెట్టాయి ఈ దేశాలన్నీ. పరిశోధకులు పలు అధ్యయనాలు చేశారు. తెరలమీద చదవడం వల్ల పిల్లల కళ్లమీద ఒత్తిడి కలుగుతోందని, దృష్టి సమస్యలు తలెత్తుతున్నాయని ఆ పరిశోధనల్లో తేలింది. గంటల తరబడి తెరలకు అతుక్కుపోవడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గిపోతోంది. ఇది వారి నేర్చుకునే సామర్థ్యంపై తీవ్రప్రభావం చూపుతోంది. కదిలే బొమ్మలను కళ్లప్పగించి చూడటం అలవాటవడంతో వాళ్లలో కొత్త విషయాలు నేర్చుకోవాలన్న జిజ్ఞాస చచ్చిపోతోంది. చదవడం, రాయడం అనే మౌలిక నైపుణ్యాలు కూడా కొరవడడం, నలుగురితో కలవకుండా ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం, మొత్తంగా సోషల్ స్కిల్స్ లోపించడం గమనించిన ఉపాధ్యాయులు ఫిర్యాదు చేయడం మొదలెట్టారు. మరోపక్క చదువుకోవడానికే కాకుండా వీడియో గేముల్లాంటి ఇతరత్రా పనులకు పిల్లలు కంప్యూటర్లు వాడటాన్ని గమనించిన తల్లిదండ్రులూ అభ్యంతరం లేవనెత్తారు. సామాజిక మాధ్యమాల వాడకానికి బానిసలైతే సైబర్ బుల్లీయింగ్ లాంటి ఆన్‌లైన్ వేధింపులనూ ఎదుర్కొనే ప్రమాదముందని వారు ఆందోళన చెందుతున్నారు.

**మళ్లీ పాత పద్ధతికి...**

యునెస్కో సైతం ఈ విషయంపై స్పందిస్తూ బోధన విషయంలో పూర్తిగా డిజిటల్ టూల్స్ మీద ఆధారపడటం మంచిది కాదంది. పిల్లలకు ఒక స్థాయి వరకూ తప్పనిసరిగా టీచర్ల ప్రత్యక్ష బోధన అవసరమని అభిప్రాయపడింది. ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని స్వీడన్ ప్రభుత్వం తన విధానాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం మొదలెట్టింది. దీర్ఘకాల ప్రభావాన్ని ఊహించకుండా డిజిటల్ బాట పట్టడం పొరపాటేనని గ్రహించింది. తిరిగి సంప్రదాయ బోధనా విధానాలను అమలుచేయడానికి మూడేళ్లుగా కృషిచేస్తోంది. పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయడానికి పెద్ద మొత్తంలో నిధులనూ కేటాయించింది. అంతమాత్రాన టెక్నాలజీని పూర్తిగా నిషేధించడం లేదు. పిల్లల అభ్యసన సామర్థ్యాలను పెంచే అవకాశం ఉన్నచోట డిజిటల్ టూల్స్‌ని జాగ్రత్తగా వాడుతున్నారు. సంప్రదాయ, డిజిటల్ విధానాల్ని బ్యాలన్స్ చేస్తూ ఎక్కడ ఏది వాడాలీ అన్న విచక్షణను టీచర్లకే వదిలేస్తున్నారు.

స్విట్జర్లాండ్ కూడా- విద్యకు టెక్నాలజీ అదనపు విలువను చేర్చాలి కానీ టెక్నాలజీయే విద్య కాకూడదని నమ్ముతోంది. తెరల వాడకం పిల్లల మానసిక ఆరోగ్యంపై చూపుతున్న ప్రభావంపై యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్ పరిశోధనలు జరిపింది. పిల్లల స్క్రీన్ టైమ్‌ని వారానికి మూడు గంటలకు పరిమితం చేయగలిగితే వాళ్ల మానసిక ఆరోగ్యం బాగుంటుందని ఈ అధ్యయనాల్లో తేలింది. దాంతో ఇన్నాళ్లూ పిల్లలకు టెక్నాలజీని దగ్గర చేయడంలో అందరికన్నా ముందున్న డెన్మార్క్ ఈ పరిణామాన్ని తీవ్రమైన సామాజిక సమస్యగా పరిగణిస్తూ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. పిల్లలు ఎక్కువ సమయం తెరలతో గడపడం తాలూకు నష్టాలను ప్రచారం చేస్తోంది. సాయంత్రాలు శారీరక వ్యాయామం, క్రీడలతో గడిపేలా చూడాలని, పడకగదిలోకి ఫోను తీసుకెళ్లవద్దని పెద్దలకు చెబుతోంది. నిషేధాలూ యుద్ధాలూ వద్దని, విలువలకు ప్రాధాన్యమిచ్చేలా తల్లిదండ్రులకు బాధ్యతను అప్పగిస్తోంది డెన్మార్క్. పిల్లల ఎదుగుదలకు కావాల్సింది- స్మార్ట్ పరికరాలు కాదు, చురుకైన వారి మెదళ్లేనని ఈ దేశాలన్నీ అనుభవంతో చెబుతున్నాయి.

# అమెరికాకు గ్రీన్‌లాండ్ ఎందుకు?

**అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా మారిపోవాలని, పనామా కాల్వను మళ్లీ స్వాధీనం చేసుకుంటామని డొనాల్డ్ ట్రంప్ చెప్పడం హాస్యాస్పదమైంది. అయితే, గ్రీన్‌లాండ్‌ను కొంటామని ఆయన పట్టుబడుతుండటం మాత్రం అంత తేలిగ్గా తీసుకోవడానికి లేదు. తొలిసారి అధ్యక్షుడైనప్పుడే గ్రీన్‌లాండ్ కొనుగోలుకు ట్రంప్ సిద్ధమన్నారు. ఆ ద్వీపంపై అంతలా గురిపెట్టడానికి కారణమేంటి?రెండో ప్రపంచ యుద్ధ కాలం నుంచే గ్రీన్‌లాండ్‌లో అమెరికా వైమానిక స్థావరం ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో సోవియట్ నుంచి, తరవాత ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా నుంచి ముప్పును ఎదుర్కోవడానికి నాటో సైనిక కూటమి తరఫున అమెరికా ఆ స్థావరాన్ని నిర్వహిస్తోంది. గ్రీన్‌లాండ్, కెనడా, అలాస్కా, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, డెన్మార్క్, రష్యాలు అతిశీతల ఆర్కిటిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉన్నాయి. ఇప్పుడు వేసవిలో ఆర్కిటిక్ మహాసముద్ర మంచు దశాబ్దానికి 12.2శాతం చొప్పన కరిగిపోతోంది. వాతావరణ మార్పుల వల్ల ప్రస్తుత దశాబ్దం ముగిసేలోపే మొదటిసారి మంచు లేని ఆర్కిటిక్ మహాసముద్రాన్ని చూస్తామని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. మంచు లేని ఆర్కిటిక్ ప్రాంతంలో రవాణా నౌకల సంచారం పెరిగిపోతుంది. అక్కడి అపార చమురు, గ్యాస్ నిక్షేపాలు, అరుదైన లోహాలను తవ్వితీయడానికి పోటీ ముమ్మరమవుతుంది. భూగోళంపై అరుదైన లోహ నిక్షేపాల్లో 25శాతం గ్రీన్‌లాండ్‌లో పోగుపడ్డాయి. వాతావరణ మార్పుల నిరోధంపై దృష్టిపెట్టని ప్రధాన దేశాలు- ఆర్కిటిక్‌లో మంచు అదృశ్యమైతే అక్కడి చమురు, గ్యాస్, ఖనిజ నిక్షేపాలను తవ్వుకోవచ్చని సంబరపడుతున్నాయి.**



**వనరుల కోసం అన్వేషణ**

ఆర్కిటిక్ మంచు కరిగి ఉత్తర సముద్ర మార్గం అందుబాటులోకి వస్తే చైనా, జపాన్‌ల నుంచి సరకులను ఆ మార్గంలోనే అమెరికా, ఐరోపాలకు పంపవచ్చు. సూయజ్, పనామా కాలువలను ఆశ్రయించనక్కర్లేదు. దానివల్ల దూరం తగ్గి సమయం, రవాణా వ్యయం ఆదా అవుతాయి. ఉత్తర సముద్ర మార్గానికున్న రక్షణపరమైన ప్రాధాన్యమూ అంతా ఇంతా కాదు. చైనా, రష్యా నౌకాదళాలు 2022, 2023ల్లో ఆర్కిటిక్‌లోని బెరింగ్ జలసంధిలో సంయుక్త విన్యాసాలు జరిపాయి. గత అక్టోబరులో రష్యా, చైనా తీరరక్షక నౌకలు (కోస్ట్‌గార్డ్) సంయుక్త విన్యాసాలు నిర్వహించాయి. ఆ రెండు దేశాలు ఆర్కిటిక్‌లో చేయిచేయీ కలిపి వనరుల అన్వేషణ, వాతావరణ మార్పులపై పరిశోధన, రక్షణ పరంగా ముందుకు సాగనున్నాయి. అమెరికా, నాటోలూ అదే పని చేయనున్నాయి. అందుకే ఆర్కిటిక్ ప్రాంతంలోని గ్రీన్‌లాండ్‌ను కొనాలని ట్రంప్ యోచిస్తున్నారు. దానితోపాటు ఆర్కిటిక్ మహాసముద్ర ఉపరితలంపై మంచును చీల్చుకుంటూ పయనించగల ఐస్ బ్రేకర్ నౌకలను సంయుక్తంగా తయారుచేయాలని నిరుడు నవంబరులో అమెరికా, బ్రిటన్, ఫిన్లాండ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దానికి ప్రతిగా రష్యా కూడా కొత్త ఐస్‌బ్రేకర్ల రూపకల్పనకు నడుంకట్టింది. విశేషమేమంటే భారతీయ షిప్‌యార్డులకు నాలుగు ఐస్‌బ్రేకర్ నౌకల తయారీ కాంట్రాక్టును ఇవ్వడానికి రష్యా సిద్ధమైంది. రష్యన్ నిపుణులు ఇప్పటికే భారత్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు షిప్‌యార్డుల్లోని నౌకా నిర్మాణ వసతులను పరిశీలించారు.

**భారత్ వ్యూహాత్మక అడుగులు**

ఆర్కిటిక్ ప్రాంతంలో రవాణా సౌలభ్యం పెరగనుందని గ్రహించి భారత్ కూడా తగిన వ్యూహంతో సిద్ధమైంది. నార్వేలోని స్వాల్‌బార్డ్‌లో 2008లో తన మొట్టమొదటి ఆర్కిటిక్ పరిశోధనా కేంద్రం హిమాద్రిని ఇండియా స్థాపించింది. రష్యా పరిధిలోని ఆర్కిటిక్‌కు భారతీయ శాస్త్రజ్ఞులు ఇంకా చేరుకోకపోయినా, అక్కడి మూర్‌మన్‌స్క్ ప్రాంతంలో సాఫార్మ్ అనే భారతీయ ఫార్మా కంపెనీ ఔషధ ఉత్పత్తి కర్మాగార నిర్మాణ పనులను 2023లోనే ప్రారంభించింది. బైడెన్ హయాములో ఆర్కిటిక్ ప్రాంతంలో రష్యాచైనా కూటమికి, అమెరికా నాటో కూటమికి మధ్య పోటీ వాతావరణం ఏర్పడినా, డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తరవాత పరిస్థితి మారుతోంది. ఉక్రెయిన్ యుద్ధ సమాప్తి గురించి సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు ఇటీవల చర్చలు జరిపారు. ఆ సందర్భంగా ఆర్కిటిక్‌లో వనరుల అన్వేషణకు అమెరికాతో సంయుక్త ప్రాజెక్టులు చేపట్టడానికి సిద్ధమని రష్యా ప్రతిపాదించింది. రష్యా భూభాగంలో చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీతకు అమెరికన్ కంపెనీలను క్రెమ్లిన్ మళ్లీ ఆహ్వానించింది. మారిపోతున్న అంతర్జాతీయ సమీకరణల మధ్య ఆర్కిటిక్‌లో శాస్త్ర పరిశోధన, ఖనిజ వనరుల అన్వేషణకు భారత్ ముందడుగు వేస్తోంది. భవిష్యత్తులో తానూ ఆర్కిటిక్ పందెంలో భాగస్వామిగా మారడానికి ప్రాతిపదికను ఏర్పరచుకుంటోంది.

విద్యుత్ లేకుంటే సామాజిక ప్రగతి కుంటువడుతుంది. అందుకే ప్రజల తలసరి విద్యుత్ వినియోగాన్ని దేశాభివృద్ధికి ఒక కొలమానంగా చూస్తారు. కానీ, కరెంటు ఉత్పత్తికి బొగ్గు, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలను వాడటం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతోంది. ఈ క్రమంలో బొగ్గుతో పనిచేసే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దాంతో పవన, సోలార్ వంటి పునరుత్పాదక, న్యూక్లియర్ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తిపై దేశాలు దృష్టిసారిస్తున్నాయి.

# చెన్నై బుక్‌ఫెయిర్‌ను చూసి నేర్చుకోవాలి!

**తెలుగు జాతి మనది... నిండుగ వెలుగు జాతి మనది అని పాడుకున్నంత మాత్రాన భాష బల పడదు. మనకు గుర్తింపైన మన భాష ఎదగాలంటే స్థిరపడాలంటే బలపడాలంటే సాహితీవేత్తలు, మేధావులు, సృజనకారులు బతకాలి. వారికి తమ ఆలోచనలను ప్రకటించుకొనే అవకాశాలు, ఆ ఆలోచనలకు అక్షర రూపాన్ని ఇవ్వగల సామాజిక, ఆర్థిక వాతావరణం ఉండాలి. తమిళ భాష కోసం 'తమిళనాడు ఇంటర్నేషనల్ బుక్‌ఫెయిర్' ఈ పని సమర్థంగా చేస్తున్నది. గత మూడేళ్లుగా తమిళనాడు ప్రభుత్వం చెన్నైలో నిర్వహిస్తున్న 'ఇంటర్నేషనల్ బుక్‌ఫెయిర్' ఈ సంవత్సరం జనవరి 16–18 తేదీల్లో జరిగింది. తమిళ సాహిత్యాన్ని ప్రపంచానికి విస్తరించడం, ప్రపంచ సాహిత్యాన్ని తమిళులకు అందించడం దీని లక్ష్యం. ఈ ఉత్సవంలో అనేక సదస్సులు, గోష్ఠులు జరిగాయి. ఎంపికైన రచయితలు, అను వాదకులు, ప్రచురణకర్తలు వీటిలో పాల్గొన్నారు.**




ప్రభుత్వం ఈ ఉత్సవానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చిందంటే అక్కడి సాంస్కృతిక మంత్రి, విద్యామంత్రి, పుస్తక ప్రచురణ సంస్థల డైరెక్టర్లు, ఆఖరికి ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఈ సభల్లో పాల్గొన్నారు. ముగింపుగా శశిధరూర్ చక్కని ఉపన్యాసం ఇచ్చారు. భాషల అనుసంధానం అనువాదాలతో సాధ్యమని, ఆలోచనలను అనుసంధానించి, అభివృద్ధి కాముక పథంలో నడవాలంటే సాహిత్యంలో అనువాద ప్రక్రియకి పెద్దపీట వేయాలని ఆయన చెప్పారు. ఈ ఏడాది 64 దేశాలు ఈ ఫెస్టివల్‌లో భాగస్వాములయ్యాయి. వచ్చే ఏడాది వంద దేశాలకు వ్యాపించాలన్నది లక్ష్యం! దాదాపు 1100 రచనలను అనువాదం చేయడానికి సంతకాలు చేసుకున్నారు. అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ తదితర యూరోపియన్ దేశాలు, ఆఫ్రికా దేశాలు ఇందులో ప్రధానంగా ఆసక్తిని కనబరిచాయి.

అనువాదాల వల్ల తమిళ దళిత సాహితీవేత్త ఇమయం ఫ్రాన్స్‌లో ప్రాచుర్యం పొందారట. దళిత స్త్రీల అణిచివేతను, ధిక్కార స్వరాన్ని వినిపించే ఇమయం పుస్తకం ఫ్రెంచ్ భాషలో 'లే పేరే'గా ప్రసిద్ధి పొందింది. ఒక తమిళ రచయిత ఫ్రాన్స్‌లో చిరపరిచితుడయ్యాడు. హిందీ, బెంగాలీ, మలయాళం, కన్నడ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు తమిళం నుంచి తమ తమ భాషల్లోకి చేసిన అనువాదాలను వివరించారు. తమ భాషల నుండి తమిళంలోకి జరిగిన అనువాదాలను కూడా చర్చించారు. ప్రఖ్యాత తమిళ రచయిత్రి లక్ష్మి అనువాదాలు చేసేటప్పుడు తమిళ సాంప్రదాయాలను వివరించడంలో అనువాదకులు నిర్లక్ష్యం చేయకూడదని గట్టిగా పట్టుబట్టారు. అనువాదం అంటే కథ చెప్పడం మాత్రమే కాదని, సంస్కృతిని, అలవాట్లను, ఆచారాలను కూడా ప్రతిబింబించాలని అన్నారు.

భాషకు సంబంధించి ఇప్పటికే ద్రవిడ ఉద్యమం వలన తమిళనాడు ప్రభుత్వం అక్కడి సైన్ బోర్డులన్నీ తమిళం లోనే ఉండాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో తమిళ భాషనే వాడాలని తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేస్తున్నది. బడులలో తమిళం నేర్చుకోవడం తప్పనిసరి చేసి, తమిళ భాషా ఉపా...

**గమనిక**

**ఎడిటోరియల్ పేజీకి మీ వ్యాసాలు పంపాలి అనుకుంటే ఈ మెయిల్ ఐడీ hamsavoiceeditorials@gmail.com పంపండి. మీ వ్యాసాలు మేము ప్రచురిస్తాం.**

ఇంతటి కోలాహలంలో తెలుగు స్వరం మూగ పోవడం బాధాకరం. ఇక్కడి ఏ చర్చలోను ఏ వేదిక పైనా మన ప్రాతినిధ్యం లేదు. మనం కూడా తమిళ సాహిత్యాన్ని తర్జుమా చేసుకుంటున్నాం. మన సాహిత్యం కూడా తమిళంలోకి అనువాదం అవుతూనే ఉంది. కానీ ఏ వేదిక మీదా మనం కనిపించలేదు. భాష బతకాలంటే రచయితలకు అవకాశాలు ఉండాలి. ఆ ప్రాపకం ప్రభుత్వమే ఇవ్వాలి. రచయితలను అనువాదకులను ప్రచురణకర్తలను ఒకచోట చేర్చాలి. అందుకు ప్రభుత్వం అండదండలు ఇవ్వాలి. భాషాభిమానం గురించి గొప్పలు చెప్పకోకుండా, పూని ఏదైనా చేసినప్పుడే తెలుగు భాష బతుకుతుంది. వెలుగుతుంది. స్థిరపడుతుంది. జాతి గర్వంగా నిలబడుతుంది.

# నీడలు కాదు, సమవుజ్జీలు

**ఆర్. వసుంధరాదేవి, ఆచంట శారదాదేవి, శివరాజు వెంకట సుబ్బ లక్ష్మి, అబ్బూరి ఛాయాదేవి, కె. రామలక్ష్మి – వీళ్ళందరి మధ్యా ఒక సామ్యం ఉంది. వారి భర్తలైన ఆర్.ఎస్. సుదర్శనం, ఆచంట జానకీ రామ్, బుచ్చిబాబు, అబ్బూరి వరదరాజేశ్వరరావు, ఆరుద్రలకు తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం ఉంది. అయిన ప్పటికీ వాళ్ళు భర్తచాటు భార్యల్లాగా ఉండిపోలేదు. రచయిత్రులుగా మర్రి చెట్ల నీడన కూడా మొలకలెత్తారు. శాఖోపశాఖ లుగా విస్తరించారు. తమకంటూ ఒక అస్తిత్వం సాధించుకున్నారు.**

ఆర్. వసుంధరాదేవి కథలుగా అందుబాటులో ఉన్నది నలభై ఎనిమిది కథలు మాత్రమే. కొన్ని రచనలకు ఏకబిగిన చదివించే లక్షణం ఉంటుంది. కానీ ఈ నలభై ఎనిమిది కథలను మాత్రం ఏకబిగిన చదవలేం. ఒక్కో కథ పూర్తవగానే మనసు ఏదో తెలీని భారంతో నిండిపోతుంది. సాంద్రతతో బరువెక్కిన లోతైన పదాలు, వాక్యాలు, ఆ బరువునీ, దిగులునీ మన గుండె లోతుల్లోకి ప్రతిష్టి స్తాయి. చదువుతున్నంతసేపూ మనకే తెలియని ఒక నిర్వేదంలో చిక్కుకుపోయి ఊపిరాడనివ్వని గాఢమైన అనుభూతికి లోనవుతాం. ఒక పక్క అమృతం, ఒక పక్క హాలాహలంగా ఆలోచన రెండు రెండుగా విడిపోతుంటుంది. "ఈ మానవజాతి ఎదుటి మనిషితోనూ, అతని సుఖదుఃఖాలతోనూ, కష్టనిష్టూరాలతోనూ సంబంధం కోల్పోవడాన రోగగ్రస్థమై పోతున్నది. మానవజాతిని ఏడ్చే నవ్వే మనుషులుగా, ఎదుటివాళ్ళను అర్థంచేసుకునే వాళ్ళుగా ఉండనీ స్వామీ" (పెంజీకటికవ్వల) లాంటి వాక్యాలు, పదబంధాలు ఆర్. వసుంధరా దేవి ప్రతిభకు, భావ వ్యక్తీకరణకు నిదర్శనం. శారదాదేవి కథల్ని కథలనే దానికన్నా ఆలోచనా శకలాలు అనవచ్చు. ఒక విషయం గురించి ఆలోచన ప్రారంభమై క్రమంగా విస్తరించి చివరికి కథగా మారిపోతుంది. అందుకే కె. రామలక్ష్మి శారదాదేవి కథల్ని 'లౌడ్ థింకింగ్' అంటారు.

ఆచంట శారదాదేవి కథలు ఎక్కడో ఆకాశం లోంచి ఊడిపడ్డట్టు ఉండవు. దిగజారిపోతున్న మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు, నైతిక విలువలు సమాజపు పోకడలు – వీటి చుట్టూ కథలు నడుస్తుంటాయి. ఎక్కడో సముద్ర గర్భంలో మొదలైన అల తన ప్రయాణం మొదలుపెట్టి ఉవ్వెత్తున కెరటంలా ఎగసిపడి తీరంచేరడం ఎంత సహజంగా క్రమబద్ధంగా జరిగి పోతుందో శారదాదేవి కథ ఎత్తుగడ, నడక అంతే సహజంగా జరిగిపోతుంది. సమస్యలు వస్తుంటాయి. పోతుంటాయి. కానీ జీవితం మాత్రం అలాగే ఉంటుంది. జీవన క్రమంలో ఎదురైన సమస్యలను ఓర్పుతో నేర్పుతో పరిష్కరించుకోవడంలోనే మనిషి ప్రతిభ దాగుంటుంది అనే భావన అనేక కథల్లో అంతర్లీనంగా ప్రవహిస్తుంటుంది. 'కారుమబ్బులు', 'ఇరుగూ పొరుగూ', 'ప్రేమ 'పెళ్ళి', 'పగడాలు', 'పారిపోయిన చిలక', 'నిద్రలేని రాత్రి', 'తెల్లార్తే ముహూర్తం' లాంటి కథలన్నీ ఏ కథకు ఆ కథ ఒక ఆణిముత్యం.

శివరాజు వెంకట సుబ్బలక్ష్మి దాదాపు యాభై కథల వరకూ రాశారు. మొదట మొదట తనకు కథలు రాయడం అంత అల వాటు లేదని, బుచ్చిబాబు గారి కోసం ఇంటికి వచ్చే స్నేహితులు, అతిథులు 'మీరేం చేస్తుంటారు' అని అడుగుతుండడంతో చిన్నగా కథలు రాయడం ప్రారంభించానని చెప్పే శివరాజు వెంకట సుబ్బ లక్ష్మి మంచి చిత్రకారిణి కూడా. సుబ్బలక్ష్మిగారి కథలన్నీ ఒక స్త్రీ హృదయంలోంచి వచ్చే కథలు. స్త్రీలు మాత్రమే రాయగలిగిన కథలు. పురుషుడు ఎంత ప్రతిభావంతుడైనా స్త్రీ స్వభావాన్ని తనకు అర్థమైన రీతిలోనే ఆవిష్కరించగలడు. ఒక స్త్రీ మాత్రమే మరొక స్త్రీ నిగూఢమైన అంతరంగ లోతుల్ని వెదికి పట్టుకోగలదు. ఆ రకంగా శివరాజు సుబ్బలక్ష్మి కథలు మధ్య తరగతి స్త్రీల మనో విశ్లేషణ కథలని చెప్పుకోవచ్చు. 'అదృష్టరేఖ', 'నీలంగాటు అయ్య గారు', 'తీర్పు', 'కావ్య సుందరి కథ', 'ఒడ్డుకు చేరిన కెరటం', 'మనో వ్యాధికి మందుంది', 'శివరాజు సుబ్బలక్ష్మి కథలు' లాంటి ఆమె నవలలు, కథల్లోని పాత్రలన్నీ సమస్యల్ని సహనంతో ఎదుర్కొం టాయి తప్ప ఆత్మహత్య పరిష్కారం అనే దిశగా పయనించవు.

అబ్బూరి ఛాయాదేవి అబ్బూరి వరదరాజేశ్వరరావు ఛాయ, ప్రచ్ఛాయ కాకుండా అబ్బూరి ఛాయాదేవిగా స్వయంసిద్ధ రచయిత్రి. ఛాయాదేవిపై చలం, జిడ్డు కృష్ణమూర్తి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే ఎంతో సంక్లిష్టమైన జిడ్డు కృష్ణమూర్తి రచనల్ని కూడా ఆమె ఎంతో ప్రతిభావంతంగా, మూలంలోని అర్థం, భావం ఏ మాత్రం చెడకుండా అచ్చతెలుగులో అనువాదం చేసి విమర్శకుల ప్రశంసలు సైతం అందుకున్నారు. 'తన మార్గం' అనే కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న అబ్బూరి ఛాయాదేవి మధ్య తరగతి కుటుంబాలలోని స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు, పురుషాధిక్య సమాజంలో అడుగడుగునా స్త్రీలు ఎదుర్కొనే వివక్ష ప్రధానంగా కథలు రాయడమే కాకుండా ఆ అనాచారాలన్నిటినీ ధైర్యంగా ప్రశ్నించాలని అంటారు. ఆడపిల్లల పెంపకం లోనూ, మగపిల్లల పెంపకంలోనూ వివక్ష చూపిస్తూ వివాహం అయిన తర్వాత బోన్సాయి మొక్కలానే స్త్రీల రెక్కల్ని కూడా కత్తిరించి 'భార్య' అనే బిరుదు తగిలించి ఆమెను కూడా బోన్సాయి మొక్కలా తయారు చేయడాన్ని తప్పు పడతారు ఛాయాదేవి ('బోన్సాయి బ్రతుకు'). తండ్రి అంటే భయం తప్ప తండ్రి ప్రేమ, ఆత్మీయ స్పర్శ తెలియని కూతురి వేదనీ; భర్తల ఆధిపత్యం కింద నలిగిపోయే భార్యల అంతర్మథనాన్నీ... ఇలా ప్రశ్నించడానికి అవకాశం వచ్చిన ఏ సందర్భాన్నీ ప్రశ్నించకుండా వదిలిపెట్టరు ఛాయాదేవి.

'తెలుగు స్వతంత్ర'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన కె. రామలక్ష్మి ఆరుద్ర సతీమణి గానే కాకుండా కె. రామలక్ష్మిగానే సుప్రసిద్ధులు. తొంభై రెండేళ్ళ జీవితంలో రామలక్ష్మి 'మెరుపు తీగె', 'అవతలి గట్టు', 'ఆంధ్రనాయకుడు', 'మానని గాయం', 'నా కూతురు ఫెమినిస్ట్' తదితర నవలలు; 'ఏ సర్టిఫికెట్', 'అందుకో ఈ ప్రేమలేఖ', 'అందమైన పొరుగు', 'అద్దం', 'అదెక్కడ' లాంటి అసం ఖ్యాక కథలతో తెలుగు సాహితీ ప్రపంచంలో శాశ్వతంగా స్థానం సంపాదించుకున్నారు. సంప్రదాయకతకు, ఆధునికతకు మధ్య సంధియుగంలోని మధ్యతరగతి కుటుంబాలు, ఆ కుటుంబా ల్లోని ఆడపిల్లలు, భార్యలు ఎదుర్కొన్న అనేక సమస్యల గురించి, స్త్రీల హక్కుల గురించి, స్త్రీల ఇంటి చాకిరికి గుర్తింపు లేకపోవడం గురించి ప్రశ్నిస్తారు రామలక్ష్మి. కేవలం రచనలకే పరిమితం కాకుండా మహిళా సంక్షేమ సంస్థలతో కూడా కలసి పనిచేసిన రామలక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసింది ఒకటుంది. 1970 ప్రాంతాల్లో ఆంధ్ర పత్రిక సచిత్ర వారపత్రికలో సుదీర్ఘంగా నడిచిన కె. రామలక్ష్మి 'ప్రశ్నలు – జవాబులు' శీర్షిక గురించి. ఎవరన్నా కొంటె ప్రశ్నలు వేస్తే అంతే చురుక్కు మనిపించేలా సమాధానం ఇచ్చేవారు. ఆ ఒక్క పేజీ పాఠకుల మోహాల్లో నవ్వుల పువ్వులు పూయించేది.


1960, 70 దశకాన్ని ఒక రకంగా మహిళా రచయితల దశకంగా చెప్పుకోవచ్చు. పాఠకుల్ని అందమైన ఊహాలోకంలో కలల ప్రపంచంలో విహరింపచేసే రచనలు ఒకవైపు, అపుడపుడే మొలకెత్తుతున్న స్త్రీ అస్తిత్వపు స్పృహ, చైతన్యం, అన్నిటినీ ప్రశ్నించే ధోరణులతో కూడిన రచనలు మరోవైపు – ఈ రెండు ధోరణులు సమాంతరంగా ప్రయాణించే సాహిత్య వాతావరణం కొత్తగా ఏర్పడింది.

# ఒబెసిటీపై పోరాటం.. 10 మందిని నామినేట్ చేసిన మోదీ

**దిల్లీ :** దేశంలో ఊబకాయం తీవ్ర సమస్యగా మారుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దీన్ని అధిగమించడానికి చర్యలు చేపట్టాలని ఆదివారం జరిగిన మన్ కీ బాత్ వేదికగా పిలుపునిచ్చారు. తాజాగా దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10 మంది ప్రముఖులను ఆయన నామినేట్ చేశారు. వీరిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

''నిన్నటి మన్ కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయానికి వ్యతిరేకంగా మన పోరాటాన్ని బలోపేతం చేయడంతో పాటు.. తినే ఆహారంలో వంటనూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించేందుకు వీరిని నామినేట్ చేస్తున్నా. ఈ ఉద్యమం మరింత విస్తరించేలా వీరంతా ఒక్కొక్కరూ 10 మంది చొప్పున వ్యక్తులను నామినేట్ చేయాలని కోరుతున్నా'' అని మోదీ రాసుకొచ్చారు. ఆనంద్ మహీంద్రా, ఒమర్





అబ్దుల్లాతో పాటు, నటుడు దినేశ్‌లాల్ యాదవ్ అలియాస్ నిరాహువా, యువ షూటర్ మను బాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు మోహన్‌లాల్, మాధవన్, గాయని శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపీ సుధామూర్తిని ప్రధాని నామినేట్ చేశారు.

ఒబెసిటీ సమస్య గురించి ప్రధాని మోదీ ఆదివారం మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. ''2022లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది చాలా ఆందోళనకర అంశం. ఊబకాయం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దీన్ని అధిగమించేందుకు మనమంతా కృషి చేయాలి. అది మన బాధ్యత కూడా..! తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేర తగ్గించుకోవాలి'' అని ప్రధాని పిలుపునిచ్చారు.

## ఫలించని 16 గంటల రెస్క్యూ ఆపరేషన్..

# మరో చిన్నారిని బలి తీసుకున్న బోరుబావి

**కోట:** బోరుబావి మరో చిన్నారి ఉసురుతీసింది. ఐదేళ్ల బాలుడిని బయటకు తీసుకువచ్చేందుకు 16 గంటల పాటు చేసిన ఆపరేషన్ విఫలం కావడంతో ఆ ఇంట్లో కన్నీరే మిగిలింది. రాజస్థాన్ లోని ఝులావర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది.

పరాలియా గ్రామానికి చెందిన కలులాల్ బగారియా ఆదివారం తల్లిదండ్రులతో కలిసి పొలానికి వెళ్లాడు. వారు పనులు చేసుకుంటుండగా.. వారికి దగ్గర్లోనే ఆడుకుంటూ పొరపాటున బోరుబావిలో పడిపోయాడు. అది 32 అడుగుల లోతు ఉంది. ఈ సమాచారం అందుకున్న అధికారులు సహాయచర్యలు ప్రారంభించారు. విపత్తు ప్రతిస్పందన దళాలు 16 గంటల పాటు నిర్విరామంగా పనిచేశారు. బాలుడి కోసం పైపు ద్వారా ఆక్సిజన్ పంపారు. కానీ ఆ ప్రయత్నాలేవీ ఫలించలేదు. సోమవారం ఉదయం బాలుడిని బయటకు తీసినప్పటికే మృతి చెందాడని గాంగ్‌ధర్ ఎస్‌డీఎం ఛతర్‌పాల్ చౌధరీ వెల్లడించారు. తల్లిదం



డ్రుల ఫిర్యాదు మేరకు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం రాజస్థాన్‌లో ఇదేతరహా ఘటన జరిగింది. కోఠ్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. దీన్ని గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. 10 రోజుల పాటు సహాయకచర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది.

కప్ టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అది సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఈ సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. కానీ బయటకు తీసే సమయానికి ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.

# వాయుసేన కష్టాలకు చెక్ పెట్టేందుకు హైలెవల్ ప్యానెల్

ఓవైపు వాయుసేనలో ఫైటర్ జెట్ల సంఖ్య పడిపోతుంటే.. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) మాత్రం నిదానంగా విమానాల తయారీపై కేంద్రం స్పందించినట్లు తెలుస్తోంది. తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ఎంకే1ఏ తయారీని వేగవంతం చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఒక హైలెవల్ ప్యానెల్‌ను ఏర్పాటుచేసినట్లు సమాచారం. ఇటీవల వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ పలుమార్లు తేజస్ విమానాల తయారీలో హాల్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేశారు. వైమానిక దళంలో ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య గణనీయంగా పడిపోతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.

తాజాగా ఈ సమస్యను పరిష్కరించడానికి ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేశారు. దీనికి రక్షణశాఖ కార్యదర్శి రాజేష్‌కుమార్ సింగ్ నేతృత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. తేజస్‌ల తయారీలో హాల్ ఉత్పత్తి మందకొడిగా సాగడానికి ప్రధాన అడ్డంకులను గుర్తించి.. పరిష్కారాలను సూచించడం దీని ప్రధాన విధి. ఈ ప్యానెల్ నెల రోజుల్లో తన విధులను పూర్తి చేసి



ఓ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

ఈ ప్యానెల్ సమీక్ష సందర్భంగా దేశ వైమానిక రంగంలో ప్రైవేటు సంస్థల పాత్రను బలోపేతం చేయడానికి ఉన్న మార్గాలను అన్వేషించనుంది. వచ్చే 20 ఏళ్లలో తేజస్‌లోని ఎంకే1, ఎంకే1ఏ, ఎం2 వేరియంట్లకు చెందిన 350 తేలికపాటి యుద్ధ విమానాలను ఆపరేట్ చేయాలని వైమానిక దళం ఆశిస్తోంది.

భారత ప్రభుత్వం దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు చేపట్టిన ఆత్మనిర్భర్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తేజస్ ప్రాజెక్టు అత్యంత కీలకమైంది. ఈనేపథ్యంలో ప్రాజెక్టు నత్తనడకపై వాయుసేన చీఫ్ తరచూ విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఇటీవల ఏరో ఇండియా షోలో ఆయన మాట్లాడుతూ ''మన అవసరాలు ఏమిటి.. ఆందోళనలు ఏమిటో మాత్రమే నేను తెలియజేయగలను. ప్రస్తుతం హాల్‌ను నమ్మే స్థితిలో నేను లేను'' అని కుండబద్ధలు కొట్టినట్లు తన అభిప్రాయం వెల్లడించారు. జనవరిలో ఓ సదస్సులో మాట్లాడుతూ.. 2010లో ఆర్డర్ ఇచ్చిన 40 తేజస్ విమానాల డెలివరీ కూడా ఇప్పటికీ పూర్తికాలేదని పెదవివిరిచారు. ప్రస్తుతం వాయుసేన వద్ద 36 తేజస్‌లు మాత్రమే ఉన్నాయి. ఇవికాకుండా 2021లో ఆర్డర్ ఇచ్చిన 83 అప్‌గ్రేడ్ అయిన ఎల్‌సీఏల కోసం కూడా ఎదురుచూస్తోంది.

# గేదెల కోసం రెండో పెళ్లికి సిద్ధం.. తర్వాత ఏమైందంటే?

ప్రభుత్వ ఆధ్వర్యంలో అక్కడ సామూహిక వివాహాలు జరుగుతున్నాయి. దాదాపు 300 మంది వధూవరులు తమ కుటుంబసభ్యులతో కలిసి.. పెళ్లి పీటలపై కూర్చున్నారు. అంతలోనే కొందరు వ్యక్తులు ఒక్కసారిగా పెళ్లి మండపానికి వచ్చి ఆపండి అంటూ సినిమా స్టైల్లో అన్నారు. వివాహానికి సిద్ధమైన వధువుల్లో ఒకరైన అస్మా అనే మహిళకు అప్పటికే పెళ్లి అయ్యిందని తాము ఆమె అత్తింటివాళ్లమని తెలపడంతో అక్కడ ఉన్నవారంతా ఆశ్చర్యపోయారు. ప్రభుత్వం అందించే ఆర్థికసహాయంతో గేదెలు కొనుగోలు చేయడానికి ఈ వివాహ నాటకం ఆడుతుందని తెలుసుకొని అధికారులు కంగుతిన్నారు.

ఆమె అత్తంటి వారు తెలిపిన వివరాల ప్రకారం.. మూడేళ్లక్రితం అస్మాకు నూర్ మహమ్మద్ అనే వ్యక్తితో వివాహం అయ్యింది. వారి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇరువురి మధ్య విభేదాలు ఎక్కువవడంతో అస్మా ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సామూహిక వివాహాలు నిర్వహిస్తోందని.. అందులో పెళ్లి చేసుకున్న జంటలకు యోగి ప్రభుత్వం రూ.35 వేలు ఆర్థికసాయం, ఇతర బహుమతులు అందజేస్తున్నట్లు తెలుసుకొంది. దీంతో వెంటనే ఆమెకు ఓ ఆలోచన వచ్చింది. ప్రభుత్వం చేస్తున్న వివాహాల్లో తన బంధువు జబేర్ అహ్మద్‌ను రెండో పెళ్లి చేసుకొని.. వచ్చే నగదును చెరి సగం పంచుకోవాలని ప్రణాళిక వేసింది.

ఆ డబ్బుతో చెరో గేదెను కొనుక్కోవాలని వారు నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం సామూహిక వివాహ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. చివరి నిమిషంలో విషయం తెలుసుకున్న అస్మా అత్తింటివారు పెళ్లి వేదిక వద్దకు చేరుకొని ఆ వివాహాన్ని ఆపివేయించారు. సామూహిక వివాహ నిబంధనలను ఉల్లంఘించినందుకు, అనధికారికంగా లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకున్నందుకు, ప్రభుత్వ పనులను అడ్డుకున్నందుకు పోలీసులు వధూవరులు



ఇద్దరి పైనా కేసు నమోదు చేశారు.

## విద్యార్థి కాలు విరిచిన టీచర్..

# చికిత్స కోసం అతడి తల్లికి రూ.200



**లక్నో:** ఒక స్కూల్ టీచర్ విద్యార్థిని దారుణంగా కొట్టాడు. అతడి కాలు విరిచాడు. ఇది తెలిసి స్టూడెంట్ తల్లి నిలదీయడంతో చికిత్స కోసం రూ.200 ఇచ్చాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆ ఉపాధ్యాయుడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ప్రైవేట్ స్కూల్‌కు చెందిన టీచర్ హర్షిత్ తివారీ క్లాస్‌లో మూడో తరగతి విద్యార్థిని ప్రశ్న అడిగాడు. సమాధానం చెప్పకపోవడంతో పదేళ్ల బాలుడి పట్ల ఆగ్రహం చెందాడు. కులం పేరుతో దూషించాడు. ఆ విద్యార్థిని కొట్టాడు. గోడ కుర్చీ, ఒంగడం వంటి శిక్షలు విధించాడు. ఆ బాలుడి వీపుపై టీచర్ కూర్చొన్నాడు. దీంతో అదుపుతప్పి కిందపడటంతో ఆ విద్యార్థి కాలు విరిగింది. కాగా, ఆ స్టూడెంట్ ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పాడు. దీంతో వారు అతడ్ని హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆ బాలుడి కాలు విరుగడంతోపాటు వినికిడి సమస్య వచ్చినట్లు నిర్ధారించారు. విరిగిన కాలుకు కట్టుకట్టారు. మరోవైపు ఆ విద్యార్థి తల్లి స్కూల్‌కు వెళ్లింది. తన కుమారుడిపై దాడి చేసి కాలు విరగ్గొట్టిన టీచర్ హర్షిత్ తివారీని నిలదీసింది. ఈ నేపథ్యంలో బాలుడి చికిత్స కోసం అతడి తల్లికి రూ.200 ఇచ్చాడు. అయితే ఆ స్టూడెంట్ పేరెంట్స్ దీని గురించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఉపాధ్యాయుడు హర్షిత్ తివారీని పోలీసులు అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటోను ఢీకొట్టిన లారీ.. ఏడుగురు దుర్మరణం

ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరుగురు కూలీలతో వెళ్తున్న ఆటో ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని ఆరుగురు కూలీలతోపాటు డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. బీహార్ రాష్ట్రం పట్నా జిల్లాలోని మాసౌర్హి నౌబత్‌పూర్ రహదారిపై ధనిచక్‌మోర్ సమీపంలో ఆదివారం రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతిచెందిన కూలీలు అంతా పట్నా జిల్లాలోని డోరిపూర్ గ్రామానికి చెందినవారు కాగా.. డ్రైవర్ సుశీల్‌కుమార్ హస్నదిహ్ గ్రామానికి చెందిన వ్యక్తి. ఆరుగురు కూలీలు పనికి వెళ్లి సాయంత్రం ఆటోలో ఇళ్లకు తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటోను లారీ ఢీకొట్టగానే రెండు వాహనాలు రోడ్డు పక్కనున్న లోతైన నీటి గుంతలో పడిపోయాయి. దాంతో జేసీబీల ద్వారా మృతదేహాలను బయటికి తీశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. జేసీబీని రప్పించి నీటి గుంతలో నుంచి మృతదేహాలను బయటికి తీయించారు. అనంతరం పోస్టుమార్టానికి పంపించారు. లారీ డ్రైవర్ మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమైందని పోలీసులు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## అవినీతికి సంబంధించిన ప్రతి కేసులో ప్రాథమిక విచారణ తప్పనిసరి కాదు


**దిల్లీ:** అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన ప్రతి కేసులోనూ ప్రాథమిక విచారణ నిర్వహించడం తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రాథమిక విచారణ నిందితులకు ఉన్న హక్కు కాదని స్పష్టంచేసింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైనవి సహా కొన్ని రకాల కేటగిరీల కేసులకు సంబంధించి ప్రాథమిక విచారణ వాంఛనీయమే అయినా, క్రిమినల్ కేసు నమోదుకు సంబంధించి ఇదేమి తప్పనిసరి ముందస్తు అవసరం కాదని తెలిపింది. ప్రాథమిక విచారణ నిర్వహణ ఉద్దేశం.. తమకు అందిన సమాచారం ప్రామాణికతను నిర్ధారించడం కాదు, ఆ సమాచారం నేరం జరిగిందన్న సంగతిని వెల్లడిస్తోందా? లేదా? అన్న విషయాన్ని గుర్తించడమేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఈ నెల 17న వెల్లడించిన తీర్పులో పేర్కొంది. ఒక ఉన్నతస్థాయి అధికారికి నేరానికి సంబంధించిన సమాచారం అందినప్పుడు, ఆ సమాచారం సహేతుకంగా ఉన్నప్పుడు, నేరం జరిగిందని హేతుబద్ధంగా ఆలోచించే ఏ వ్యక్తికైనా అనిపించే విధంగా సమాచారం ఉన్నప్పుడు ప్రాథమిక విచారణను నివారించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. అవినీతి నిరోధక చట్టం కింద కర్ణాటక లోకాయుక్త పోలీస్‌స్టేషన్ నమోదు చేసిన ఒక ఎఫ్ఐఆర్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేయడంపై దాఖలైన అప్పీలుకు సంబంధించి సుప్రీంకోర్టు ఈ అభిప్రాయాన్ని వ్యక్తీకరించింది.

## దిల్లీ విమానాశ్రయంలో వన్యప్రాణుల స్వాధీనం



దిల్లీ: బ్యాంకాక్ నుంచి దిల్లీకి వచ్చిన ముగ్గురు భారతీయుల నుంచి కస్టమ్స్ అధికారులు విదేశీ వన్యప్రాణుల్ని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో రకరకాల పాములు, కొండచిలువలు, బల్లులు, జెర్రిలు, సాలె పురుగులు వంటివి ఉన్నాయి. నిఘా సమాచారం ఆధారంగా ఆదివారం తెల్లవారుజామున 1.35 గంటల ప్రాంతంలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ ప్రయాణికుల్ని సోదాచేసి వీటిని పట్టుకున్నారు. మరో ఘటనలో ఇదే విమానాశ్రయంలో రూ.6 కోట్ల విలువైన వజ్రాల హారం ఇటీవల పట్టుబడింది. ఇది కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్దే లభ్యమైంది.

## టాయిలెట్లో ఫోన్ సంభాషణలతో మొలల సమస్య



**దిల్లీ:** టాయిలెట్లో కమోడ్‌పై కూర్చొని ఫోన్‌లో ఎడతెగని సంభాషణలు సాగించడం వల్ల మొలలు, యానల్ ఫిస్టులాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల తరచూ వైద్యుల వద్దకు వెళ్లాల్సి వస్తుందన్నారు. హెమరాయిడ్లు, ఫిస్టులా కేసులు ఇటీవల బాగా పెరిగాయని తెలిపారు. నీరు సరిపడినంత తాగకపోవడం, చిరుతిళ్లు ఎక్కువగా తినడం, టాయిలెట్ లో ఎక్కువ సమయం గడపడం, శారీరక శ్రమ పెద్దగా లేని జీవనశైలి, మంచి ఆహారం తీసుకోకపోవడం ఇందుకు కారణమవుతున్నట్లు చెప్పారు. ఎక్కువసేపు టాయిలెట్ లో కూర్చోవడంవల్ల మలద్వారంపై ఒత్తిడి పెరుగుతోందని తెలిపారు. దీనివల్ల నొప్పితో కూడిన ఇన్‌ఫ్లమేషన్ తలెత్తుతోందని, ఫలితంగా మొలలు.. తీవ్ర కేసుల్లో యానల్ ఫిస్టులాలు ఉత్పన్నమవుతున్నట్లు వివరించారు. ఇలాంటివాటికి చికిత్స కోసం రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ ఆఫ్ హెమరాయిడ్స్ విధానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

## 'కాజీరంగా' జాతీయ పార్కులో విదేశీ రాయబారుల విహారం

కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, 61 దేశాల రాయబారులు అస్సాం లో పర్యటించారు. ఇందులోభాగంగా కాజీరంగా జాతీయ పార్క్ ను సందర్శించారు. అక్కడ ఏనుగు ఎక్కి సవారీ చేశారు. అనంతరం జీప్‌లో పార్క్ అంతా తిరుగుతూ ఏనుగులకు ఆహారం అందించారు. అస్సాం వ్యవసాయ శాఖ మంత్రి అతుల్ బోరా, కాజీరంగా లోక్‌సభ ఎంపీ కామాఖ్య ప్రసాద్ తాసా, కాజీరంగా నేషనల్ పార్క్ డైరెక్టర్ సోనాలి ఘోష్, డీఎఫ్ఓ అరుణ్ విఘ్నేష్ విదేశీ రాయబారులకు అక్కడి విషయాలను వెల్లడించారు. వివిధరకాల జంతువులను సమీపం నుంచి చూడటం మంచి అనుభూతినిచ్చిందని జైశంకర్ తెలిపారు. సాయంత్రం గువాహటిలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దాదాపు 9,000 మంది కళాకారులతో జూమోయిర్ నృత్య ప్రదర్శనను ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొనున్నారు. రాష్ట్రంలో మంగళవారం జరిగే అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ప్రారంభ సెషన్‌కు కూడా విదేశీ రాయబారులు హాజరవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాజీరంగా పార్క్‌లో విదేశీ రాయబారుల విహారం గురించి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సోషల్ మీడియాలో పేర్కొంటూ పలు ఫొటోలు షేర్ చేశారు.



## 7 కోట్ల ఖరీదైన వాచ్ ధరించి



హార్దిక్ పాండ్యా ఓ స్టయిలిష్ ప్లేయర్. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కీలకమైన బాబర్ వికెట్‌ను తీశాడు. అతనికి వాచీలంటే తెగ మోజు. ఆ టేస్టే ఏంటో పాక్‌తో మ్యాచ్‌లో ప్రదర్శించాడతను. సుమారు 7 కోట్లు ఖరీదు చేసే వాచ్‌ను పెట్టుకుని అతను మ్యాచ్ ఆడాడు. ఇక సోషల్ మీడియాలో అతని స్టయిల్స్ గురించి యూజర్స్ తెగ కామెంట్ చేస్తున్నారు. వాస్తవానికి పాక్‌తో మ్యాచ్‌లో 8 ఓవర్లు వేసిన పాండ్యా కేవలం 31 రన్స్ మాత్రమే ఇచ్చాడు. కీలకమైన దశలో రెండు వికెట్లు తీసుకున్నాడు.లగ్జరీ బ్రాండ్లను ఇష్టపడే హార్దిక్.. రిచర్డ్ మిలీ ఆర్‌ఎం 27-02 చేతి వాచీని ధరించాడు. అమెరికా మార్కెట్‌లో దాని విలువ 8 లక్షల డాలర్లు. రిచర్డ్ మిలీ వాచీని కోటీశ్వర్లు కూడా ధరించడం అరుదే. వాస్తవానికి ఈ వాచీని.. టెన్నిస్ దిగ్గజ ప్లేయర్ రఫేల్ నాదల్ కోసం డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. కార్బన్ టీపీటీ యునీబాడీ బేస్‌ప్లేట్ ఈ వాచీ ప్రత్యేకత. దీని వల్ల ఆ వాచీకి షాక్ రెసిస్టెన్స్, డ్యూరబులిటీ అధికంగా ఉంటాయి. హార్దిక్ పాండ్యా పెట్టుకున్న రిచర్డ్ మిలీ వాచీ లాంటి వాచ్‌లు ఇప్పటి వరకు కేవలం 50 మాత్రమే ఉత్పత్తి చేసినట్లు తెలుస్తోంది.

పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో హార్దిక్ కొత్త మైలురాయి అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్లు తీసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో బాబర్ ఆజమ్, సౌద్ షకీల్ వికెట్లను పడగొట్టేశాడు. ఇద్దరూ మంచి టచ్‌లో ఉన్న సమయంలోనే వాళ్ల వికెట్లను తీశాడు. 30.76 సగటుతో 200 వికెట్లు తీసిన ఆల్‌రౌండర్ అయ్యాడు.

## విరాట్ కోహ్లీ ఓ కోహినూర్ డైమండ్




విరాట్ కోహ్లీ మరో రెండు మూడేళ్లు క్రికెట్ ఆడతాడని మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధు పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఫామ్ లేమితో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ.. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. వన్డే కెరియర్‌లో 51వ సెంచరీ పూర్తి చేశాడు. ఇక భారత్ జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఆరు వికెట్ల తేడాతో చాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్ బెర్తును కన్ఫర్మ్ చేసుకుంది. ఈ సందర్భంగా టీమిండియా మాజీ ఆటగాడు ననవజ్యోత్ సిద్ధు స్పందించారు. విరాట్ ఆటపై మక్కువ కలిగిన ఆటగాడని.. పాక్‌పై సెంచరీ చేసిన విధానాన్ని చూస్తే.. రాబోయే రెండు మూడేళ్లు ఆడతాడని అంచనా వేశారు. మరో పది, పదిహేను సెంచరీలు సాధిస్తాడని తాను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని తెలిపాడు. ఎవరైనా కష్ట సమయాలను ఎదుర్కొంటారని.. గత ఆరు నెలల్లో విరాట్ విషయంలో చాలా జరిగిందన్నారు. పాకిస్తాన్‌పై విరాట్ చేసిన సెంచరీ గుర్తుండి పోతుందన్నారు.

విరాట్ కోహ్లీ లాంటి క్రికెటర్లు తరానికి ఒకసారి పుడతారని.. అతను కోహినూర్ లాంటివాడని పేర్కొన్నారు. అతన్ని ఆటగాడిగా అంచనా వేసేటప్పుడు అతని ట్రేడ్‌మార్క్ ఏంటో తెలుసుకోవడం ముఖ్యమని.. తాను సచిన్ టెండూల్కర్ చూసిన సమయంలో ఎప్పుడూ బ్యాక్‌ఫుట్ పంచ్ ఇచ్చేవాడని.. గవాస్కర్‌ని పరిశీలిస్తే స్ట్రెయిట్ డ్రైవర్.. విరాట్‌ని పరిశీలిస్తే కవర్ డ్రైవ్ చేస్తాడని.. బంతిని తలపైకి తీసుకుని అందంగా కవర్ డ్రైవ్‌గా మలిచినప్పుడు తిరిగి ఫామ్‌లోకి వచ్చిందని తెలుస్తుందని పేర్కొన్నారు. విరాట్ కోహ్లీ చేసిన పనికి.. రోహిత్ ముఖంలో చిరునవ్వు రూపంలో చూశానన్నారు. ఇది ఒక జట్టు ఆట.. తోటి ప్లేయర్ జట్టు జభ్యుడి ప్రదర్శన చూసి గర్వపడినప్పుడు.. మంచి సంకేతమని.. అంతా ఒకే కుటుంబంగా ఆడుతున్నారని.. సహచరుడిని చూసి గర్వపడుతున్నారని అర్థమని తెలిపాడు. ఒకరి ఆనందంలో భాగం కావడం, అది స్నేహానికి సంకేతమని సిద్ధు పేర్కొన్నారు.

## బాబర్ అజామ్ కాదు.. విరాట్
## కోహ్లీ అసలైన కింగ్: పాక్ మాజీ కెప్టెన్




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. అతను హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈనేపథ్యంలో బాబర్ అజామ్‌పై ఆ దేశ మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్ విమర్శలు గుప్పించాడు. భారత్‌పై బాబర్ అజామ్ ఇప్పటివరకు ఆడిన ఒక్క మ్యాచ్‌లోనూ పాక్ జట్టు గెలవలేదని, సోషల్ మీడియాలో మాత్రం అతనికి అనవసరమైన హైప్ ఇస్తున్నారని వ్యాఖ్యానించాడు.

పీఆర్ ఏజెన్సీలపై కూడా హఫీజ్ విమర్శలు చేశాడు. ఎవరినైనా 'కింగ్' అని పిలవాలంటే అందుకు బాబర్ అజామ్ అర్హుడు కాదని.. దానికి విరాట్ కోహ్లీ అర్హుడని హఫీజ్ పేర్కొన్నాడు. పాక్‌పై కోహ్లీ (100*) సెంచరీ బాది జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం హఫీజ్ మాట్లాడుతూ కోహ్లీని బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని కొనియాడాడు. కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా పరుగులు సాధించాడని, 'కింగ్' అని పిలవడానికి అర్హుడని చెప్పాడు.

'విరాట్ హైస్టేజ్ పెర్ఫార్మర్. అతను పెద్ద మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేస్తాడు. భారత్... పాకిస్థాన్‌తో ఆడినప్పుడల్లా ఆ మ్యాచ్‌లలో మీకు స్టార్‌గా మారే అవకాశం వస్తుంది. షోయబ్ మాలిక్ భారత్‌పై బాగా బౌలింగ్ చేశాడు. అక్కడే అతను స్టార్ అయ్యాడు. షాహిద్ ఆఫ్రిది భారత్‌పై సిక్సర్లు బాది స్టార్ అయ్యాడు. విరాట్ కోహ్లీ ఇలాంటి సందర్భాల కోసం వేచిచేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకొంటాడు. అతను పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటాడు. 'నేను భారత్ కోసం మ్యాచ్ గెలుస్తాను. నేను ఆడటమే కాదు, నా దేశం కోసం మ్యాచ్ గెలుస్తాను' అని అనుకుంటాడు. అందుకే అతను ప్రపంచంలోనే గొప్ప బ్యాటర్. 'కింగ్' అని పిలవడానికి విరాట్ కోహ్లీ అర్హుడు. బాబర్ అజామ్ కాదు. కోహ్లీ ప్రదర్శన చూడండి. అతను ప్రపంచవ్యాప్తంగా బాగా ఆడాడు.




## రెండు మ్యాచ్‌ల్లో ఓడినా పాకిస్థాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు.. ఎలాగంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ లో ఆతిథ్య పాకిస్థాన్ జట్టు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి సెమీస్ రేసులో చాలా వెనకబడి పోయింది. గ్రూప్-ఎలో ఉన్న పాక్ తొలుత న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలైంది. తాజాగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడింది. నేడు (ఫిబ్రవరి 24న) న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మధ్య జరిగే పోరుతో పాకిస్థాన్ భవితవ్యం తేలనుంది. న్యూజిలాండ్ గెలిస్తే.. గ్రూప్-ఎ నుంచి కివీస్, భారత్ ముందంజ వేస్తాయి. పాకిస్థాన్, బంగ్లాదేశ్ నాకౌట్ చేరకుండానే ఇంటిముఖం పడతాయి. కివీస్ ఓడితేనే పాక్, బంగ్లా సెమీస్ రేసులో ఉంటాయి.

పాక్ సెమీస్ చేరాలంటే సమీకరణాలు ఇలా..

ఫిబ్రవరి 24న జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను బంగ్లాదేశ్ ఓడించాలి.

ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో జరిగే పోరులో పాక్ కచ్చితంగా విజయం సాధించాలి.

మార్చి 2న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించాలి.

ఇలా జరిగితే గ్రూప్-ఎలో భారత్ 6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలుస్తుంది. మిగతా మూడు జట్లు రెండేసి పాయింట్లతో సమానంగా ఉంటాయి. మెరుగైన నెట్ రన్‌రేట్ కలిగిన జట్టు టీమ్ఇండియాతోపాటు నాకౌట్ దశకు చేరుతుంది.

## వన్డేల్లో తొలి 'డబుల్'.. సచిన్
## రికార్డుకు 15 ఏళ్లు




సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం లిటిల్ మాస్టర్ నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. సచిన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పాడు. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనది అని చెప్పొచ్చు. అదే వన్డేల్లో డబుల్ సెంచరీ. సాధారణంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో సెంచరీ చేస్తేనే గొప్పగా భావిస్తారు. అలాంటిది సచిన్ ఏకంగా డబుల్ సెంచరీ బాదేసి క్రీడాలోకాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. అప్పటికి సచిన్ వయసు 36 ఏళ్ల 10 నెలలు.

వన్డేల్లో తొలి 'డబుల్'

2010, ఫిబ్రవరి 24.. భారత్, సౌతాఫ్రికా మధ్య గ్వాలియర్‌లో రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో సచిన్ (200*; 147 బంతుల్లో 25 ఫోర్లు, 3 సిక్స్‌లు) ద్వి శతకం బాదేసి అజేయంగా నిలిచాడు. ఈ మేటి ఇన్నింగ్స్‌తో వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు మాస్టర్ బ్లాస్టర్. తర్వాత చాలామంది ఈ ఫీట్‌ను సాధించినా సచిన్ డబుల్ సెంచరీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. సచిన్ డబుల్ సెంచరీకితోడు దినేశ్ కార్తిక్ (79), ధోనీ (68) రాణించడంతో టీమ్ఇండియా 50 ఓవర్లలో 401/3 భారీ స్కోరు చేసింది. అనంతరం సఫారీలు 42.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటయ్యారు.

## ఫామ్‌లో లేడన్నారు.. కానీ పెద్ద మ్యాచ్‌లో
## సత్తా చాటాడు.. కోహ్లీపై రిజ్వాన్ ప్రశంసలు




ఛాంపియన్స్ ట్రోఫీ లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఫలితంతో భారత్ దాదాపు సెమీస్ బెర్తు ఖరారు చేసుకోగా.. పాక్ ఇంటిముఖం పట్టినట్లే. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ (100*) మేటి ఇన్నింగ్స్ ఆడి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ చక్కని కవర్‌డ్రైవ్ షాట్లతో అలరించాడు. దీంతో విరాట్‌పై మాజీ భారత ఆటగాళ్లతోపాటు ఇతర దేశాల మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా కోహ్లీ ఆడిన తీరును మెచ్చుకున్నాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి ఎంతో ప్రయత్నించామని.. కానీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను తమ నుంచి లాగేసుకున్నాడని పేర్కొన్నాడు.

'విరాట్ కోహ్లీ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం. కానీ, సునాయాసంగా పరుగులు రాబట్టి మా నుంచి మ్యాచ్‌ని లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని రిజ్వాన్ వివరించాడు.

మాకు ఆశ్చర్యంగా అనిపించలేదు: రోహిత్

'కోహ్లీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని ఇష్టపడతాడు. ముఖ్యంగా అతను జట్టు కోసం ఆడాలని కోరుకుంటాడు. ఎప్పుడూ తన అత్యుత్తమ ఆటను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాడు.కీలక సమయంలో తనలోని నైపుణ్యాలను మరింత మెరుగ్గా ప్రదర్శిస్తాడు. పాక్‌పై కోహ్లీ భారీ ఇన్నింగ్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నవారిలో ఒక్కరూ కూడా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే ఎన్నో సంవత్సరాలుగా జట్టు కోసం అతడేం చేస్తున్నాడో మనందరికీ తెలుసు. కోహ్లీ తనదైన స్టైల్‌లో మ్యాచ్‌ను ముగించడం బాగుంది' అని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు.



# దగ్గరుండి బిర్యానీ తినిపిస్తారు

'కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "'ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను.

'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

# బాలీవుడ్.. వివాహ వ్యవస్థను తప్పుగా చూపిస్తోంది: కంగన విమర్శలు

సన్యా మల్హోత్ర ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ మూవీ 'మిసెస్'. జీ5 ఓటీటీ వేదికగా ప్రసారమవుతోన్న ఈ చిత్రాన్ని ఉద్దేశించి బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ పరోక్ష విమర్శలు చేశారు. బాలీవుడ్ చిత్రాలు వివాహ వ్యవస్థను తప్పగా చిత్రీకరిస్తున్నాయని ఆరోపించారు. ఉమ్మడి కుటుంబాల్లో ఉండే పెద్దలను తప్పగా చూపించడం మానాలని తన అభిప్రాయాన్ని తెలియజేశారు. "ఉమ్మడి కుటుంబాల్లో ఉండే పెద్దల గురించి చెప్పాలంటే.. వారు కుటుంబానికి మానసిక ధైర్యాన్ని ఇస్తుంటారు. ఎన్నో విలువైన విషయాలు నేర్పిస్తుంటారు. మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు కూడా ఉన్నాయి. అందులో సందేహం లేదు. బాలీవుడ్‌లో వచ్చే ప్రేమ కథా చిత్రాలు వివాహ వ్యవస్థ గొప్పతనాన్ని తగ్గించేలా చిత్రీకరిస్తున్నారు. జీవితం చాలా చిన్నది. మన బాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగిపోవాలి. గుర్తింపు కోసం ఎక్కువగా పోరాటం చేస్తే చివరకు ఒంటరిగా మిగిలిపోవాల్సి వస్తుంది" అని ఆమె రాసుకొచ్చారు.

'గ్రేట్ ఇండియన్ కిచెన్' చిత్రాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే తమిళం, తెలుగులో సినిమా వచ్చింది. తాజాగా ఇదే చిత్రాన్ని బాలీవుడ్‌లో 'మిసెస్' పేరుతో రీమేక్ చేశారు. హిందీ ప్రేక్షకులకు అనుగుణంగా 'మిసెస్'ను రూపొందించారు. ఎన్నో కలలతో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన మహిళకు ఎదురైన సమస్యలు ఏమిటి? కుటుంబసభ్యుల నుంచి ఆమె ఎలాంటి అనుభవాలు ఎదుర్కొంది? తన కలలను ఎలా సాకారం చేసుకుంది? అనే అంశాలతో ఈసినిమా తెరకెక్కింది. సన్యా మల్హోత్ర యాక్టింగ్‌ను సినీ ప్రియులు మెచ్చుకుంటున్నారు.



# రావణ్ పాత్ర పోషించడానికి కారణమదే: యశ్

రామాయణాన్ని ఆధారంగా చేసుకొని బాలీవుడ్‌లో 'రామాయణ' అనే భారీ బడ్జెట్ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో రావణ్ పాత్రలో కనిపించనున్నారు కన్నడ నటుడు యశ్ . ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం గురించి యశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"ఇదొక అద్భుతమైన పాత్ర. ఈ కథలో నటించడానికి ప్రత్యేకమైన కారణాలు అంటూ ఏమీ లేవు. కేవలం ఆ పాత్రలో నటించాలనే ఉద్దేశంతోనే ఓకే చెప్పాను. రామాయణానికి సంబంధించి ఇదికాకుండా వేరే ఏదైనా పాత్ర చేస్తారా అంటే.. నేను తప్పకుండా నో అనే చెబుతా. ఒక నటుడిగా ఇది నాకు సవాలుతో కూడుకున్న పాత్ర. ఆ పాత్రలో ఎన్నో షేడ్స్ ఉంటాయి. యాక్టింగ్‌కు ఎంతో స్కోప్ ఉంటుంది" అని యశ్ చెప్పారు.

రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ఇది



చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాదిలో ఇది విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతగా యశ్ వ్యవహరిస్తున్నారు. ఇదే విషయం గురించి ఇటీవల ఓ చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "'డీనెగ్' సీఈవో నమిత్ మల్హోత్రాను గతంలో కలిశా. ఆయన 'రామాయణ' గురించి నాతో చెప్పారు. ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తున్నా పలు కారణాల వల్ల సాధ్యపడట్లేదని చెప్పారు. భారతీయ చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న ఆయన విజన్ నన్ను ఆకర్షించింది. దాంతో, ఈ ప్రాజెక్టుకు సహ నిర్మాతలుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నా" అని తెలిపారు.

'టాక్సిక్' టీమ్ బిగ్ ప్లాన్..!

యశ్ ప్రస్తుతం 'టాక్సిక్' కోసం వర్క్ చేస్తున్నారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ దీనిని రూపొందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోన్న ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర విషయం తాజాగా బయటకు వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను అలరించేలా టీమ్ దీనిని నిర్మిస్తోంది. కన్నడతోపాటు ఇంగ్లీష్‌లోనూ ఒకేసారి షూట్ చేస్తున్నారు. అన్ని భారతీయ భాషలతోపాటు పలు విదేశీ భాషల్లోనూ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. ఆ మేరకు భారీగానే ఖర్చు పెడుతోందట.

# 'ఛావా'.. ఆ వారసులకు దర్శకుడు క్షమాపణ

ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవితాన్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కిన చిత్రం 'ఛావా' . లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో దూసుకెళ్తోన్న ఈ సినిమా విషయంలో గానోజీ, కన్హోజీ షిర్కే వారసులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈక్రమంలో దర్శకుడు వారికి క్షమాపణలు చెప్పారు.ఈ సినిమాలో తమ పూర్వీకులను తప్పగా చూపించారంటూ గానోజీ, కన్హోజీ షిర్కే వారసులు ఇటీవల ఆరోపణలు చేశారు. తమ పూర్వీకులకు సంబంధించిన సన్నివేశాల్లో తగిన మార్పులు చేయకపోతే ఊరుకోమని, న్యాయపోరాటానికి సిద్ధమంటూ హెచ్చరించారు. అంతేకాకుండా, రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని పేర్కొన్నారు. ఈమేరకు లక్ష్మణ్‌కు నోటీసులు పంపించారు. దీనిపై స్పందించిన ఆయన వారి కుటుంబీకులకు ఫోన్ చేసి క్షమాపణలు చెప్పారు. గానోజీ, కన్హోజీలను తప్పగా చూపించే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని వెల్లడించారు. అందుకే వారికి సంబంధించిన వివరాలు, వారు ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయాలను సినిమాలో తాను ఎక్కడా చూపించలేదని చెప్పారు. ఈమేరకు ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వార్తలు వస్తున్నాయి.

విక్కీ కౌశల్, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా నటించారు. శంభాజీ మహారాజ్‌కు నమ్మకస్థులైన గానోజీ, కన్హోజీ.. చివరకు ఔరంగజేబుతో చేతులు కలిపి మహారాజ్ ప్రాణాలకు హాని వాటిల్లేలా చేశారని 'ఛావా'లో చూపించారు. దీనిని వారి వారసులు తప్పు పట్టారు. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ చిత్రం అంతటా ప్రశంసలు దక్కించుకుంది. శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ నటనను ప్రతిఒక్కరూ మెచ్చుకున్నారు.




# ఓటీటీలోకి అజిత్ 'పట్టుదల' మూవీ

అజిత్ హీరోగా మాగిజ్ తిరుమనేని తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'విదాముయార్చి' . తెలుగులో 'పట్టుదల' పేరుతో ఈ నెల 6న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓటీటీ వేదికగా సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమా 'నెట్‌ఫ్లిక్స్' లో మార్చి 3న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ అవుతుందని.. సోషల్ మీడియా వేదికగా సదరు ఓటీటీ సంస్థ ప్రకటించింది . త్రిష హీరోయిన్‌గా అలరించిన ఈ మూవీలో అర్జున్, రెజీనా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

అజర్‌బైజాన్‌లోని ఓ అమెరికన్ కంపెనీలో ఉన్నతోద్యోగిగా పనిచేస్తుంటాడు అర్జున్ (అజిత్). ఆయన భార్య కాయల్ (త్రిష). ప్రేమించి పెళ్లి చేసుకున్న వారు పన్నెండేళ్లు అన్యోన్యంగా జీవిస్తారు. ఆ తర్వాత వారి వైవాహిక బంధంలో మనస్పర్థలు చోటుచేసుకుంటాయి. దాంతో, అర్జున్ నుంచి విడిపోవాలనే నిర్ణయానికొస్తుంది కాయల్. తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లే ప్రయత్నంలో ఉన్న ఆమెని... తానే కారులో తీసుకువెళతానని, అది ఇద్దరికీ గుర్తుండిపోయే ఆఖరి ప్రయాణంలా ఉంటుందని చెబుతాడు అర్జున్. అందుకు కాయల్ ఓకే చెబుతుంది. అలా మొదలైన ఆ ఇద్దరి ప్రయాణంలో అనుకోని అవాంతరాలు ఎదురవుతాయి. ఆ తర్వాత కాయల్ కనిపించకుండా పోతుంది. ఇంతకీ కాయల్ ఏమైంది? ఆమెని వెదుక్కుంటూ వెళ్లిన అర్జున్ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? దారి మధ్యలో తెలుగువారిగా పరిచయమైన రక్షిత్ (అర్జున్), దీపిక (రెజీనా)కీ - అర్జున్, కాయల్‌కీ సంబంధం ఏమిటన్నది మిగతా కథ.





# శివంగి విశ్వరూపం

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్న విమెన్ ఓరియెంటెడ్ ఫిల్మ్ 'శివంగి'. దేవరాజ్ భరణి ధరణ్ దర్శకుడు. నరేశ్‌బాబు పి. నిర్మాత. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మార్చి 7న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఒక క్రైమ్‌ని ప్రెజెంట్ చేస్తూ టీజర్ మొదలైంది. తన జీవితంలో జరిగిన రెండు ముఖ్య విషయాలు ఆనందిని వెంటాడుతుంటాయి. తర్వాత ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకున్నది? అనేది చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. 'వంగేవాళ్లు ఉన్నంతవరకూ మింగే వాళ్లు ఉంటారు. నేను వంగే రకంకాదు.. మింగే రకం.' అనే బోల్డ్ డైలాగ్ టీజర్‌లో హైలైట్ అని మేకర్స్ చెబుతున్నారు.సాంకేతికంగా కూడా సినిమా రిచ్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిశోర్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: భరణి కె.ధరన్, సంగీతం: ఏహెచ్ కాషిఫ్, ఎబినేజర్ పాల్, నిర్మాణం: ఫస్ట్‌కాపీ మూవీస్.

Editor, Printed And Published Owned By Ediga Nagaraju, H.No: 84/188A, Near YSR Statue, Shareen Nagar, Kalluru Mandal, Kurnool Dist. Printed At Maa Janani Publications, H.No: 84/1192, Shareen Nagar, Kalluru Mandal, Kurnool Dist, Pin: 518 002, RNI No: AP Tel/2019/77777, email address: hamsavoice@gmail.com. Contact No: +91 9949246060